నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం మే 11, 2024 www.navatelangana.com

పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి తెర



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయంత్రం అరు గంటల నుంచి ఎన్నికల ప్రచారానికి తెర పడింది. పార్లమెంట్ ఎన్నికలు చివరి అంకానికి చేరింది.ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ బీజేపీ,బీ ఆర్ఎస్ తమ అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం హెూరా హెూరీగా ప్రచారం చేశారు.

కాంగ్రెస్ పార్టీ నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిజెపి నుంచి భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమీషా, బీఆర్ ఎస్ నుండి మాజీ ముఖ్య మంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర రావు, మాజీ మంత్రి కేటీఆర్, హరీష్ రావు, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, తమ్మినేని వీరభద్రం, సిపిఐ నారాయణ,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, కాంగ్రెస్ పార్టీ నుంచి అటవీ పర్యా వరణ దేవతల శాఖ మంత్రి కొండా సురేఖ మంత్రి సీతక్క, శ్రీధర్ బాబు లు వచ్చి, కార్నర్ మీటింగ్ లు,రోడ్ షో, బహిరంగ సభలు సమావే శాలు నిర్వహించారు. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో తమ తమ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం ముమ్మరంగా చేశారు.

నేటి నుంచి 48 గంటల పాటు ఎలాంటి ప్రచారాలు చేయవద్దని రిటర్నింగ్ అధికారి ప్రావీ ణ్య, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. నేటితో ఎన్నికల ప్రచారం చివరి ఘట్టానికి చేరుకుంది.



బీజేపీ ఓడించి కావ్యను గెలిపించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రామస్వామి

నవతెలంగాణ-కాశిబుగ్గ

పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని చిత్తుగా ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ముక్కెర రామస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం కూటమి అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వరంగల్ బట్టల బజార్, బీట్ బజార్ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఎమర్జెన్సీని మించిన నియంతత్వ పోకడలకు పోతూ రాజ్యాంగాన్ని మౌలిక సూత్రాల, ప్రజాస్వాంబిక లౌకిక విలువలపై దాడి చేస్తూ ఇచ్చిన వాగ్దానం అమలు చేయకుండా రాముడి పేరు చెప్పి ప్రజల దష్టిని మళ్లించి మత రాజకీయాలను ప్రజలకు పులుముతూ మరోసారి ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మిక వర్గంపై, వారి హక్కులపై దాడి చేస్తూ కార్మిక చట్టాలను రద్దు చేస్తూ పెట్టుబడిదారులకు అనుకూల చట్టాలు చేస్తూ కార్మికుల పొట్టలు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లలో దేశంలో నిరుద్యోగం బాగా పెరిగిందని, నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యాదగిరి, రాఘవరెడ్డి, కుమార్, రాజు, భాస్కర్ పాల్గొన్నారు.



కావ్యను అధిక మెజారిటీతో గెలిపించాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అరూరి కుమార్ అన్నారు. కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట, రఘునాథ్ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ సీపీఐ (ఎం) బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. దేశంలో మతోన్మాద బీజేపి నియంతత్వ పోకడలకు అడ్డుకట్ట వేసి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపైన ఉందన్నారు. కార్యక్రమంలో కొల్లోజు రమేష్, దామర శ్రీనివాస్, కందుకూరి రమేష్, వీర స్వామి, బోయ గాలయ్య, ఓడపల్లి రవీందర్, శ్రీనివాస్ చారి, చరమందచారి, పి శివ, ధర్పల్లి కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



బలరాంనాయక్‌ను మెజార్టీతో గెలిపించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈసంపల్లి బాబు

నవతెలంగాణ-దుగ్గొండి

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈసంపల్లి బాబు కోరారు. శుక్రవారం మండలంలోని గిర్నిబావిలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచార జాతాను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద కార్పొరేట్ అనుకూల బీజేపీ, దాని మిత్రపక్షాలను చిత్తుగా ఓడించి ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరారు.పదేండ్లలో బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై భారాల మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కష్టార్జితంతో ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రధాని మోడీ కారు చౌకగా ఆదానీ, అంబానీలకు కట్టబెట్టారని ఆరోపించారు. స్వామి నాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తానని వాగ్దానం చేసిన మోడీ ప్రభుత్వం ఆ సిఫారసులను అమలు చేయడానికి పూనుకోకపోవడమే కాకుండా, వ్యవసాయానికి మరణశాసనంగా పరిగణించే 3వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకురావడం సిగ్గుచేటన్నారు. కులాలు, మతాల పేరుతో ప్రజల్లో విభజన తీసుకొచ్చి ప్రజల మీద నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారన్నారు. ప్రజా వ్యతిరేకమైన నియంతత్వ విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాల్సిన అవ సరం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, అక్కపెల్లి సుధాకర్, చల్లా నరసింహారెడ్డి, గిన్నె సాంబయ్య, కోడం రమేష్, నరసింహస్వామి, ఇజ్జగిరి కనకమల్లు పాల్గొన్నారు.

నగరంలో తడారుతున్న గొంతులు

గుక్కెడు నీళ్ల కోసం కాలనీవాసుల పడిగాపులు
గ్రేటర్ పరిధిలో కొనసాగుతున్న తాగునీటి కటకట
ఉన్నత అధికారుల మాట బేఖాతర్
నోచుకోని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు తాగునీటికి సంబంధించి పగడ్బందీ చర్యలు తీసుకోవాలని కిందిస్థాయి అధికారులకు సూచనలు చేసి తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే బల్దియా అధికారులు మాత్రం ప్రజలు పడుతున్న తాగునీటి ఇబ్బందులను పక్కనబెట్టి పార్లమెంట్ ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించడంలో నిమగ్నమయ్యారని ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. ప్రజలకు కనీసం తాగునీటి సమస్యను పరిష్కరించకుండా అధికారులందరూ ఎన్నికల నిర్వహణపైనే దృష్టి పెట్టడంతో ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యంగా వరంగల్ మహానగరంలో తాగునీటి ఇబ్బందులు తెలెత్తకుండా ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా తాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేకాధికారి గోపి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే సంబంధిత శాఖ అధికారులు ధర్మసాగర్‌లోని వాటర్ లెవెల్స్‌ను అంచనా వేసి ఒకవేళ అవి సరిపోకపోతే నీటిని అందించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి ఉంది. నగర సమీపంలోని వ్యవసాయ బావుల నుండి బోరు బావుల నుండి తాగునీటిని అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి. కానీ



అధికారులు అవేమీ పట్టించుకోకపోవడంతో నగర ప్రజల నుంచి విమర్శలు వెలువెత్తుతున్నాయి.

గతంలో వేసవికాలం వచ్చిందంటే నగర ప్రజలు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొకుండా వ్యవసాయ బావుల నుంచి ట్యాంకర్ల ద్వారా పలు కాలనీలో సరఫరా చేసేవారు. ప్రస్తుతం ఎండాకాలం దష్ట్యా ఉష్ణోగ్రత 46డిగ్రీల పైగా ఉన్నప్పటికీ ప్రజలు దాహంతో అల్లాడుతున్నా పట్టించుకునేనాథుడే కరువయ్యాడని కీర్తినగర్, కాశిబుగ్గ, ఏసిరెడ్డి నగర్, దేశాయిపేట్, శివనగర్, మొగిలిచర్ల తదితర ప్రాంతాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం క్షేత్రస్థాయిలో నీటి సరఫరా చేయడంలో, సిబ్బందిని సమన్వయం చేయడంలో విఫలమయ్యారని పలు కాలనీవాసులు విమర్శిస్తున్నారు. తాగునీరు అందించడం లేదని సంబంధిత అధికారులను ప్రజలు అడిగితే పొంతన లేని సమాధానాలు చెప్పుతూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

కానరాని బల్దియా చలివేంద్రాలు

గతంలో ఎండాకాలం వచ్చిందంటే బల్దియా ఆధ్వర్యంలో బాటసారుల దాహం తీర్చేందుకు పలు కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేసేవారు. కానీ ఈ ఏడాది కొన్ని ప్రాంతాల్లో నామమాత్రంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ వాటి నిర్వహణలోనూ తీవ్రంగా విఫలమయ్యారని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.ఏది ఏమైనప్పటికీ సరైన సమయానికి ప్రజలకు తాగునీరు అందించాలని పలువురు అనుకుంటున్నారు.

క్రమంతప్పకుండా నీళ్లు అందించాలి : విజయ (కీర్తినగర్‌వాసి)

నగరంలోని 16వ డివిజన్ కీర్తినగర్‌లో నల్లానీళ్లు సక్రమంగా రాకపోవటంతో తాగేందుకు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఒక్కోసారి నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ కొద్దిసేపు మాత్రమే నీళ్లు ఇవ్వడంతో అవి ఎటూ చాలడంలేదు. ఎండాకాలం కావడంతో నీటి వాడకం ఎక్కువగా ఉంది. పిల్లల స్నానాలు, తదితర అవసరాలకు తీవ్రంగా ఇబ్బంది ఉంది. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు పట్టించుకోని తాగునీరు సక్రమంగా అందించేలా చర్యలు తీసుకోవాలి.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి : హేమలత (కాశిబుగ్గ వాసి)

ఎండాకాలంలో తాగునీరు ఇబ్బందులు లేకుండా చూడాలి. ఒకవేళ తాగునీటి నిల్వలు తక్కువగా ఉంటే నగర చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి నీటి సమస్యను పరిష్కరించాలి.మే నెల 15వ తేదీ వచ్చినప్పటికీ అధికారులు ఇంకా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తున్నామని చెబుతూ దాటు వేస్తూనే ఉన్నారు. వెంటనే ట్యాంకర్లతో నీటి సమస్య తీవ్రంగా ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలి.

పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్



లోకసభ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటున్నామని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు జరగబోయే సాధారణ పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించి పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవీఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలె క్టర్ పి. ప్రావీణ్య అధికారులతో సమావేశమై ఎన్ని కల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వ హణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో సైలెన్స్ పీరియడ్‌లో పాటించాల్సిన నిబంధనలపై సహాయ రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రి బ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పా టు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్‌కు ఈవీఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహ నాలను సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఆర్ ఓ అశ్విని తానాజీ వాఖెడే, డిఆర్‌ఓ శ్రీనివాస్, ఏఆర్‌ఓ సిదం దత్తు, కలెక్టరేట్ ఏవో శ్రీకాం త్, పర్యవేక్షకులు విశ్వనారాయణ, రమేష్, చంద్ర శేఖర్, మంజుల పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవడం ఓటర్ల బాధ్యత

ఓటు హక్కు వినియోగించుకోవడాన్ని బాధ్యత గా భావించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. లోక్ సభ ఎన్నికల నేపద్యం లో వరంగల్ లోక్ సభ నియోజకవర్గ పరిధి వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి సంబందించి స్వీప్ 2024 అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వరంగల్ బస్‌స్టేషన్‌లో ఓటరు చైతన్యం కోసం ఏర్పా టు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మెప్మా వారి సహకారంతో ఓటు హక్కు అవగాహన కోసం బస్‌స్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాలలో పోలింగ్ శాతం తక్కువగా నమోదు అవుతుందని, నగర ప్రజలు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి పోలింగ్ ప్రక్రియలో భాగస్వాములై పోలింగ్ శాతాన్ని పెంచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రయాణ ప్రాంగణ ఆవరణలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఫోటో తీసుకోవడంతో పాటు ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్లు వైద్య సిబ్బంది చే ఓటరు అవగాహన ర్యాలీ బస్టాండు నుండి రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, డిఎంహెచ్ ఓ వెంకటరమణ, డిపిఆర్ ఓ అయూబ్ అలీ, సిడిపిఓ విశ్వజ, తహసిల్దార్ ఇక్బాల్, వరంగ ల్ (తూర్పు) నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి కోల రాజేష్‌కుమార్‌గౌడ్, డిపో మేనేజర్‌లు మోహన్‌రావు, సురేష్ మెడికల్ అధికారులు డాక్టర్ మానస, డాక్టర్ అర్చన, డాక్టర్ పల్లవి, డాక్టర్ అఖిల్, టిఎంసి రమేష్, సీనియర్ సిటిజన్‌లు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఎంసీఎంసి నుండి ముందస్తు ధ్రువీకరణ పొందాలి జిల్లా ఎన్నికల అధికారి

మే 12, 13 తేదీలలో పత్రికలలో ఎన్నికలకు సంబంధించిన ప్రకటనల జారీ కోసం ముందస్తుగా జిల్లా కేంద్రంలోని ఎంసిఎంసి కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి అనగా మే 11 సాయంత్రం 5 గంటల నుంచి సైలెన్స్ పీరియడ్ పాటించాలని, సైలెన్స్ పిరియడ్‌లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల సర్వే వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించినందున, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.



ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్న మోడీ

కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కత్తి వెంకటస్వామిగౌడ్

నవతెలంగాణ-నర్సంపేట

ప్రధాని మోడీ మతోన్మాద రాజకీయాలతో ప్రజల నడుమ విభజన సృష్టిస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఓబీసీ సెల్ చైర్మన్ కత్తి వెంకటస్వామిగౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెంకటస్వామి మాట్లాడారు. ప్రధాని మోడీ ప్రజారోగ్యాన్ని అడ్డంపెట్టుకొని ఫార్మా కంపెనీల బాండ్ల ఆదాయాన్ని చేజిక్కించుకొని అక్రమ వసూళ్లకు పాల్పడిందని ఆరోపించారు. బాండ్ల పేరిట అత్యధికంగా బీజేపీ ఖాతాకే చేరడం ఇందుకు రుజువు చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి అన్ని వర్గాలను మోసగించిందన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకొనేందుకే రాముడి పేరిట డ్రామా ఆడుతుందన్నారు. మతో కల్లోలను సృష్టించి ప్రజలను విభజించిందన్నారు. రామజన్మ గుడి ప్రారంభానికి రాష్ట్రపతి ముర్మును వితంతువని ఆహ్వానించకుండా అవమానించిందని విమర్శించారు. నాడు వితంతువును ఈ దేశ ప్రధానిగా చేసి మహిళలను గౌరవించిన చరిత్ర కాంగ్రెస్‌దేనని గుర్తు చేశారు. రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేసిన మోడీ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమౌతుందన్నారు.ఉత్తరాదిలో ఇక మోడీ చాలు అంటూ అక్కడి ప్రజల్లో నినాదం ఇందుకు నిదర్శమన్నారు. మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్‌ను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొర్ర రాజన్న, పీసీసీ కోఆర్డినేటర్ జనార్థన్ గౌడ్, వెంకన్న, తిరుమల్, చీకటి రవి, లింగారెడ్డి పాల్గొన్నారు.



కార్యకర్తలను కాపాడుకుంటా

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

కార్యకర్తలు నా ఆరో ప్రాణం, ప్రతీ ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడు కుంటానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హనుమకొండ మండలంలోని సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో సుమారు 50మందికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని, రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పాత కొత్త అనే విభేదాలు లేకుండా కలిసికట్టుగా పని చేసి వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మోహన్ నాయక్ మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నారం దర్గా కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న దర్గా కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండలంలోని అన్నారం షరీఫ్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం మండలంలోని అన్నారం షరీఫ్ యాకూబ్ షావలి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ వందల ఏళ్ల చరిత్ర కలిగిన యాకూబ్ షావలి దర్గా దర్శనానికి వచ్చే భక్తుల నుండి నిబంధనలకు విరుద్ధంగా బలవంతపు వసూళ్లు చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకునేలా ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. అన్నారం దర్గాకు వచ్చే సందర్శకుల నుంచి బలవంతంగా యాట కందూరుకు, కోడి కందూరు మొక్కుల చెల్లింపు కోసం టికెట్ రూపంలో డబ్బులు చెల్లించిన కూడా, టెండర్ నిబంధనలకు విరుద్ధంగా వేల రూపాయలు ఇస్తేనే పూజలు చేస్తున్నారని అన్నారు. భక్తుల మొక్కులు చెల్లింపు కోసం పూజలు చేసేందుకు పూజారులను వక్ఫ్ బోర్డ్ నియమించి వారికి జీతాలు ఇస్తున్నప్పటికీ కాంట్రాక్టర్ కనుసన్నలలో పూజారులు పని చేస్తూ కాంట్రాక్టర్ బలవంతపు వసూళ్లకు సహకరిస్తున్నారన్నారు. వాహనాల పూజల కోసం డబ్బులు చెల్లించి టికెట్ తీసుకున్నప్పటికీ పూజారులు వేల రూపాయలు ఇస్తేనే పూజలు చేస్తున్నారన్నారు. గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు మండల కమిటీ ఆధ్వర్యంలో సంబందిత అధికారులకు ఫిర్యాదు చేసి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని టెండర్ రద్దు చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొడుగు భిక్షపతి, నాయకులు మహబూబ్ అలీ, మోటపోతుల సారంగపాణి, ఇరగాని సాంబయ్య, గొడుగు రమేష్, చల్ల వెంకన్న, వినయ్, మైసయ్య,రాపోలు రవి, అఖిల్, మధుకర్, రాజబాబు, మోహన్ నాయక్,వీరన్న, విజేందర్ నాయక్,దయాకర్,లచ్చు నాయక్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటా : ఎర్రబెల్లి

నవతెలంగాణ-రాయపర్తి

కార్యకర్తలు అధైర్యపడొద్దు ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటా అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కాట్రపల్లి బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మండల శ్రీధర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఎర్రబెల్లి వెళ్లి పరామర్శించి కుటుంబానికి నేనున్నానట్టు భరోసా ఇచ్చారు. తదుపరి ఇటీవల మరణించిన గంగారపు శ్రీనివాస్, తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దొంతరబోయిన అంజయ్య తల్లి మరణించగా వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో జడ్పీటీసీ రంగు కుమార్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, సురేందర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు ఉన్నారు.



బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్‌కు డీవైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నిరుద్యోగ యువతను మోసం చేసిన బీజేపీని ఓడించడం కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు డివైఎఫ్ఐ హనుమ కొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి తెలిపారు. డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ బృందం శుక్రవారం కాంగ్రెస్ నేత ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హనుమకొండలో నివాసంలో కలిసి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. గత పదేళ్ల కాలం నుంచి బీజేపీ యువతను, ప్రజలను మోసంచేసి పబ్బం గడు పుకుందని, మరోసారి గెలవడంకోసం అనేక ప్రయత్నాలు చేస్తుం దని దాన్ని యువత తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మతం, కులంపేరుతో ప్రజలమధ్య విభజన సృష్టిస్తుందని, ప్రజల మధ్య అసమానతలను పెంచి పోషిస్తుందని సనాతన ధర్మం పేరుతో వెనకటి కాలానికి తీసుకెళ్లేందుకోసమే బీజేపీ ప్రయత్నం చేస్తుందని, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుకు వెళుతున్న దేశాన్ని మూఢనమ్మకాల పేరుతో వెనక్కి నెట్టే ప్రయత్నం చేసిందన్నారు యువతకు ఉద్యోగాలు లేకుండా రిజర్వేషన్లను అమలు కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని విమర్శించారు. గతంలో ఎన్నడు లేని విధంగా ధరల భారం మోపి ప్రజల నడ్డి విరిసిందని, బీజేపీని ఓడిస్తేనే ప్రజలు బాధల నుంచి అధిక బారాల నుంచి విముక్తి పొందుతారని, యువతకు ఉద్యోగాలు నోటిఫికేషన్ వస్తాయని అన్నారు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని రాజ్యాంగాన్ని రక్షించాలని తిరుపతి పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా నాయకులు యువన్, శివాణి, ఊర్మిళ, శైలజ, యేసు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- పరకాల ఏసీపీ కిషోర్ కుమార్



నవతెలంగాణ-శాయంపేట

ఈనెల 13న జరుగనున్న పార్లమెంటు ఎన్నికలలో మేము అండగా ఉంటామని, ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ అన్నారు. పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని ప్రజలకు మేము అండగా ఉంటామని ధైర్యాన్ని ఇస్తూ బార్డర్ పోలీస్ జవాన్లతో కలిసి శుక్రవారం మండలంలోని కొప్పుల, శాయంపేట గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా సిఐ రంజిత్‌రావు, ఎస్సై ప్రమోద్ కుమార్‌లతో కలిసి పరకాల ఏసిపి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ కిషోర్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరగడానికి, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాజకీయ నాయకుల ప్రలోభాలకు తలోగ్గకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజలకు సేవ చేసే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు.

దామెర : ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు మండల ప్రజలు సహకరించాలని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ కోరారు. ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని దామెర, ఊరుగొండ గ్రామాల్లో కేంద్ర బలగాలతోపాటు స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ఎన్నికలను శాంతియుతంగా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునేందుకు ప్రజలు వివిధ వర్గాల వారు రాజకీయ నాయకులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు, ఎస్సై కొంక అశోక్, కేంద్ర బలగాలు, పోలీసులు పాల్గొన్నారు.

ఇనుగాల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని కటాక్షపూర్‌కు చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు ఆ పార్టీని వీడి మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎంఏ గఫూర్ అధ్వర్యంలో వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరగా వారిని కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారిలో సునీల్, మనోజ్, రాజేశ్వరరావు, అఖిల్ ఉన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, రాజునాయక్, సాంబయ్య, మల్లయ్య రాకేష్, సాదిక్, మహేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చల్లా సాంబరెడ్డి గుండెపోటుతో బాధపడుతూ గురువారం రాత్రి మరణించారు. శుక్రవారం వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్రజ్యోతి సందర్శించి భౌతికకాయానికి పూలు చల్లి పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతా లక్ష్మారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, ఘంటా శ్యాంసుందర్‌రెడ్డి, పసుల ప్రవీణ్ పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడికి మహా అన్నపూజ

నవతెలంగాణ-దామెర

దామెర మండలం ఊరుగొండ లోని శ్రీ భవాని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో అక్షయ తతీయను పురస్కరించుకొని మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం అనంతరం స్వామి వారి కి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ నేపథ్యంలో స్వామి వారిని అన్నము పూలదండలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల రాణి రవీందర్, గౌడగాని వేణుగోపాలరావు, వేణుమాధవరెడ్డి, నాగరాజు, అర్చకులు పచ్చల ఉపేంద్ర శర్మ ,వచ్చునూరి శరత్ శర్మ శ్రావణ్ శర్మ భక్తులు పాల్గొన్నారు.

బీజేపీకి మద్దతు మాదిగలను వంచించడమే

నవతెలంగాణ-ఆత్మకూరు

ఎమ్మార్పీఎస్ బిజెపికి మద్దతు అనేది కేవలం మాదిగలను వహించడమేనని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలువేరు బిక్షపతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ 11న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ప్రధాని నరేంద్ర మోడీతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ చేసుకున్న ఒప్పందం మాదిగల ఓట్లను నిస్సిగ్గుగా దండుకోవడమేనని బిక్షపతి ఆరోపించారు. మాదిగల ఓట్ల లబ్ధి కోసమే బిజెపి ఆడిన నాటకం అని అందులో వాస్తవం లేదన్నారు. గతంలో నరేంద్ర మోడీ రాజ్యసభలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధ్యం కాదని ప్రకటించడాన్ని ఆయన గుర్తు చేశారు. వర్గీకరణకు పార్లమెంట్లో 2/3 మెజార్టీ అవసరమని ఆయన అన్నారు. గతంలో 20 రాష్ట్రాల నుండి అభిప్రాయ సేకరణలో ఏడు మాత్రమే అనుకూలంగా 13 వ్యతిరేకంగా నివేదికలు ఇచ్చాయని ఆయన గుర్తు చేశారు. కాబట్టి ఎస్సీ వర్గీకరణ సాధ్యమయ్యే విషయం కాదని కేవలం మాదిగల ఓట్ల కోసం ఆడుతున్న నాటకమని విమర్శించారు. మాదిగలు ఈ విషయాన్ని నమ్మకుండా కాంగ్రెస్ పక్షాన నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆ పార్టీతోనే దళితులకు సమన్యాయం జరుగుతుందన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కార్మిక రత్న అవార్డు గ్రహీత జిన్నారపు మహేందర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలి ఇచ్చి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వెల్ఫేర్ బోర్డు కి ఇప్పటివరకు చైర్మెన్ ను నియమించలేదని, వెల్ఫర్ బోర్డుకు మా కార్మికుడినే చైర్మన్ గా నియమించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు గత ప్రభుత్వం అర కొర పథకాలతో మా పొట్టకొట్టిందన్నారు. మాకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను డిమాండ్లను పరిష్కరించేందుకు కషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

కార్మిక పక్షాన గత ప్రభుత్వం లో వున్న సంక్షేమ పథకాలను రెండింతలు చేయాలని గుర్తు చేశారు. 55 ఏళ్లకే పెన్షన్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు గిన్నారపు, రేణుకుమల్ల శ్యామ్, దుప్పటి సాంబయ్య, మల్లంపల్లి ఎంపీటీసీ బింరెడ్డి కరుణాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ సింగారపు రమేష్, మాజీ సర్పంచ్ నరబోయిన ఎల్లాస్వామి, ముఖ్య నాయకులు గిన్నారపు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులపై అధికారుల ఆగడాలు

- 'ఆయనను' ప్రసన్నం చేసుకుంటేనే సులువైన డ్యూటీలు
- విధుల కేటాయింపులో చుక్కలు చూపుతున్న అధికారి
- నేను సింహంలాంటోడిని దగ్గరకు రావొద్దంటూ ఆగ్రహం
- 'లక్షే లక్ష్యం'తో టిమ్ డ్రైవర్లలో ఆందోళన





నవతెలంగాణ-హన్మకొండ

మండువేసవి కాలంలో ఎండ తాకిడిని తట్టుకుని డ్యూటీలు చేస్తూ ఆర్టీసీ ఆదాయం పెంచడం కోసం కష్టపడుతున్న డ్రైవర్లు, కండక్టర్లపై కొందరు అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ప్రధానంగా వరంగల్-2 డిపోలో పలువురు డ్యూటీలు వేసే అధికారులు డ్రైవర్లు కండక్టర్లపై దురుసుగా ప్రవర్తిస్తూ నానా దుర్భాషలాడుతున్నారని పలువురు డ్రైవర్లు, కండక్టర్లు వాపోతున్నారు. ఆయన బాధలు భరించలేక ఆర్టీసీకి పెద్దదిక్కైన ఆర్‌ఎంకుచెప్పుకుంటే వారికి డ్యూటీలు వేయడంలో చుక్కలు చూపుతున్నాడని ఇక మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి ఎలా డ్యూటీలు చేయాలని కొంతమంది డ్రైవర్లు కండక్టర్లు నవ తెలంగాణకు తమ గోడు వెళ్ళబోసుకున్నారు.

ఆయనను ప్రసన్నం చేసుకుంటేనే సులువైన ...

డ్రైవర్లు, కండక్టర్ల అనుభవం, వయస్సు, వారి ఆరోగ్య పరిస్థితి చూసి మానవతా దృక్పథంతో డ్యూటీలు వేసే ఒక అధికారి అంతా నేనేబాస్... నేను చెప్పినట్లే మీరు డ్యూటీలు చేయాలని ఇబ్బందులు పెడుతున్నారని అతని ప్రసన్నం చేసుకుంటే మాత్రం సులువైన డ్యూటీలు వేస్తున్నారని ప్రశ్నించిన పలువురు డ్రైవర్లు, కండక్టర్లపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని పలువురు డ్రైవర్లు, కండక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షెడ్యూల్ టైం ప్రకారం ఉదయం డ్యూటీకి వచ్చిన వారిని సాయంత్రం వరకు వారిని నిలబెట్టి వారికి సాయంత్రం డ్యూటీ వేస్తున్నారని కొందరికి రెండు, మూడు రోజులపాటు డ్యూటీలు వేయకుండా వేధింపులకు గురిచేస్తున్నారని హార్ట్‌సర్జరీలు జరిగిన మరికొందరికి దూర ప్రాంతాల డ్యూటీలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎదురు ప్రశ్నించిన వారిని నేను సింహంలాంటొన్ని నా దగ్గరికి ఎవరు రావద్దని దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు డ్రైవర్లు, కండక్టర్లు వాపోతున్నారు.

టిమ్ డ్రైవర్లకు లక్షే లక్ష్యం ఛాలెంజ్ టెన్షన్...

ఇక గుంటూరు, వైజాగ్, హైదరాబాదు లాంటి సర్వీస్‌ల టిమ్ డ్రైవర్లను 'లక్షే లక్ష్యం ఛాలెంజ్' పేరిట అధికారులు టెన్షన్ పెడుతున్నారు. డిపో నుండి సర్వీస్ బయలుదేరే ముందే వారికి పైస్థాయి అధికారులు ఫోన్‌చేసి ఈరోజు ఇంత అమౌంట్ తేవాలని హుకుం జారీ చేస్తున్నారు. ప్రతీరోజు ఏ సర్వీసు ఎంత కలెక్షన్ తీసుకురావాలో డిపో ఆవరణలో బాహాటంగానే ఒక చార్ట్ డిస్ప్లే చేస్తున్నారు. ఒకవేళ అనుకున్న లక్ష్యం పూర్తి చేయకపోతే ఆ డ్రైవర్లకు మరుసటి రోజు నుండి అధికారుల వేధింపులు అంతా ఇంతా కాదని ఆ టెన్షన్ భరించలేక కలెక్షన్‌పై దృష్టి పెట్టి డ్రైవింగ్ పై శ్రద్ధ చూవకపోవడంతో అనేక ప్రమాదాలకు గురవుతున్నామని పలువురు డ్రైవర్లు వాపోతున్నారు. ప్రైవేటు ఏజెన్సీలలాగా మాకు టార్గెట్లు పెట్టడం సమంజసం కాదని అధికారులు ఇప్పటికైనా ఈ పద్ధతికి స్వస్తి పలకాలని పలువురు డ్రైవర్లు కోరుతున్నారు.

ఆర్‌ఎంతో బాధలు చెప్పుకుంటే వేధిస్తున్నారు : ప్రభాకర్, డ్రైవర్



మా బాధలు ఆర్‌ఎంతో చెప్పుకున్న పాపానికి ఇంకో సంవత్సరంలో రిటైర్డ్ కాబోతున్న నాకు అధికారులు డ్యూటీల విషయంలో ఇబ్బంది పెడుతున్నారు. నాకున్న చార్టెడ్ డ్యూటీని తీసి క్లిష్టమైన డ్యూటీలు వేస్తున్నారు. నాకు బీపీ,షుగర్ వ్యాధులు ఉన్నా పట్టించుకోకుండా లాంగ్ డ్యూటీ వేసి చాలా ఇబ్బందులు పెడుతున్నారు. డ్యూటీలు వేయకుండా రోజులుగా తిప్పించుకుంటున్నారు.

ఓపెన్ హార్ట్ సర్జరీ అయినా లాంగ్ డ్యూటీలు : వెంకన్న, కండక్టర్



నాకు ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. రెండు రోజుల క్రితం డ్యూటీ కి రాగానే చాతిలో నొప్పి, చెమటలు రావడంతో డిఎం, సిఐ దృష్టికి తీసుకు వెళ్లగా ఇంటికి వెళ్లి విశ్రాంతి తీసుకో అని చెప్పారు. అయితే నేను ఇంటికి వెళ్ళగానే ఎస్‌టిఐ ఫోన్ చేసి నాకు నీ ఆరోగ్యంతో సంబంధం లేదు నువ్వు వెంటనే డ్యూటీకి రావాలని అసభ్య పదజాలంతో దూషించాడని చేసేదేమి లేక డ్యూటీ చేస్తున్నానని బాధపడుతూ చెప్తున్నారు. నాలాంటి వారికి అధికారులు ఓడి డ్యూటీ వేయాలని ప్రాధాయపడుతున్నారు.

అవాస్తవ ఆరోపణలు : ప్రసన్న కుమార్, డిపో ఎస్‌టిఐ



నేను డ్రైవర్లు, కండక్టర్లను వేధిస్తున్నాననడం అవాస్తవం. మా పై అధికారుల ఆదేశాల మేరకే నేను డ్యూటీలు వేస్తున్నాను. అయితే డ్రైవర్లు వేచి ఉండడానికి కారణం డ్రైవరు షెడ్యూల్ టైం ప్రకారం వచ్చినప్పుడు కండక్టర్లు రావడంలేదని, డ్రైవర్ కండక్టర్లు సకాలంలో వచ్చినప్పుడు సర్వీసులు అందుబాటులో లేకపోవడం వల్లనే వారు వేచి చూడాల్సి వస్తుందన్నారు. అనారోగ్యంగా ఉన్న వారికి డిపోచార్ట్ ప్రకారం వారి యోగ్యతను బట్టి డ్యూటీలు వేస్తున్నాం. అయితే డిపోలో 117 సర్వీస్‌లకు 162 మంది కండక్టర్లు, 199 డ్రైవ ర్లు మాత్రమే ఉన్నారు. సరియైన సిబ్బంది లేకపోవడం వల్ల కొన్ని ఇబ్బందు లు ఉన్నది నిజమే. ఇక 'లక్షేలక్ష్యం' ఛాలెంజ్ టార్గెట్ నా పరిధికాదు. రాష్ట్రస్థాయిలో అధికారులు టార్గెట్లు రూపకల్పన చేసి డిపోల ముందు చార్టులు డిస్ప్లే చేస్తున్నారన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కావ్యను భారీ మెజార్టీతో గెలిపిస్తాం : సీపీఎం







నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఎం బలపరిచిన ఇండియా కూటమి వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపిస్తామని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి పేర్కొన్నారు. గ్రేటర్ వరంగల్ 2వ డివిజలోని భగత్‌సింగ్‌నగర్‌కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కావ్యను గెలిపించాలని నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి మంద మల్లేశం అధ్యక్షత వహించగా బొట్ల చక్రపాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బిజెపి పార్టీ మతతత్వపు పార్టీ అని ఆ పార్టీ నేతలు రాముడిపేరుతో రాజకీయాలు చేస్తూ పబ్బంగడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. జీఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో హనుమకొండ మండలం నార్త్‌జోన్ కార్యదర్శి గాదె రమేష్ మండల కమిటీ సభ్యుడు ఇంజంపల్లి రాజు, సీపీఐ(ఎం) నాయకులు వోటల పాపయ్య, ఉడుతా అశోక్, కొగరు బిక్షపతి, కనకం సదానందం, చెట్టుపెల్లి అమృత, జనగాం యమున, బండి స్వాతి, ఆరిగేల రాజరాజేశ్వరిదేవి, భోగి సప్న, అల్లి కళ, కట్ట రమ, చెంగెల్లి స్వరూప, పానుగంటి కమల, రజిత, పొగాకు శ్రీదేవి, శారద, ధార రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

55వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం

55 డివిజన్‌లో భీమారం ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఎం మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు పాల్గొని పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ పదేళ్ల అధికారంలోకి ఉండి సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నేటికి ఊసేలేదన్నారు. ఇల్లులేని నిరుపేదలకు 2022 లోపు ఇండ్లు నిర్మిస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్క ఇల్లు కట్టించిన పాపానపోలేదుని విమర్శించారు. మనదేశంలో నల్లధనాన్ని తీసుకొచ్చి ఒక్కొక్కరి ఖాతాల్లో రూ.15 లక్షలు జమ చేస్తామని వాగ్దానం చేసి ఇప్పటివరకు బ్యాంకు అకౌంట్లో ఒక్క రూపాయి కూడా వేయలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులుపుల్ల అశోక్, జూకంటి పద్మ నాయకులు, బొంత సతీష్, లోకిన శీను, శ్రీధర్ శ్రీనివాస్, శ్రీవాణి, అనిఫా అజీమా వనజ, మౌనికలు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లను చిత్తుచిత్తుగా ఓడించండి

హనుమకొండ : ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో వరంగల్ పార్లమెంటు స్థానం నుండి సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గారిని అధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఎం పార్టీ ఖాజీపేట మండల కమిటీ సభ్యులు వస్కుల మల్లేశం అన్నారు. శుక్రవారం 31వ డివిజన్ న్యూ శాయంపేట, సుర్జిత్ నగర్, ఐడియల్ కాలనీ, శాయంపేట లో ఇంటింటా కరపత్రాలు పంచుతూ నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న మల్లేశం మాట్లాడుతూ, మోడీ మరోసారి అధికారంలోకి వస్తే ఈ రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చివేస్తారని, రిజర్వేషన్లు లేకుండా చేసి, దళిత, గిరిజన, బలహీనవర్గాలు, మైనార్టీ వర్గాల వారిని విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసి వారిని కులవత్తులు చేసేవారిగా, వెట్టి చాకిరి చేసే వారిగా శ్రమ దోపిడీచేసి బానిస వ్యవస్థను తిరిగి స్థాపించడానికి తన మాతృసంస్థ అయిన ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అమలు చేయడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నారని అన్నారు. మోడీహయాంలో ఆర్థిక అంతరాలు పెరిగి, సామాజిక వ్యత్యాసాలు విపరీతంగా పెరిగాయని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళిత, క్రిస్టియన్, మైనార్టీ వర్గాలపై అనేక విధాలుగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

మోడీ ప్రభుత్వం మతోన్మాద విధానాలతో కులాలు, మతాల మధ్య అంతరాలు సృష్టించి విభజించి పాలిస్తుందని ఆనాడు బ్రిటిష్ వారు అవలంబించిన విధానాన్ని ఈరోజు మోడీ ప్రభుత్వం అనుసరిస్తుందని. రైతు, కార్మిక, మహిళ, యువజన, విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అన్ని వర్గాల ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తుందని, అందుకే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ బీజేపీ ఓటమి లక్ష్యంగా దేశవ్యాప్తంగా బిజెపిని ఓడించే లౌకికవాద పార్టీలకు మద్దతిస్తుందని, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీకి సిపిఎం మద్దతునిస్తుందని అన్నివర్గాల ప్రజలు ఐక్యమై కడియం కావ్య చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రచార కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య, దండు దయాకర్, కొట్టి శివ, జంపాల రమేష్, విజయ్, రాజు, మదన్ చారి, వెంకన్న, సురేష్, విమల, వినోద, అనుష, సరిత, రాజేశ్వరి, తులసి, కోమల, లక్ష్మి శారద తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలి

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పేద ప్రజల కోసం పనిచేసేది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమేనని పార్లమెంట్ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతునిస్తూ అండగా నిలవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కొరకు శుక్రవారం హనుమకొండ కంచరకుంటలోని సెయింట్ పాల్ చర్చ్ నందు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో హనుమకొండ, స్టేషన్‌ఘన్‌పూర్, పరకాల, వర్ధన్నపేట నియోజకవర్గాల పాస్టర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్.నాగరాజులు హాజరయ్యారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల కోసం గత 60 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో అభివద్ధి సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందన్నారు. బిజెపివాటిని విస్మరించి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించినటువంటి భారత రాజ్యాంగాన్ని మార్పులు చే ర్పులు చేసి ముఖ్యంగా దళితులు, బీసీలు, మైనారిటీలు, క్రిస్టియన్లు రిజర్వేష న్లు కోల్పోయేవిధంగా ప్రణాళిక రచిస్తుందని పేర్కొన్నారు. మీరు మే 13న బయటకు వచ్చి ఓటు వేసి మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అని వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూమతోన్మాద బీజేపీ పార్టీని ఓడించాలి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండి చేసింది ఏమీలేదని కేవలం కార్పొరేట్ పెట్టుబడిదారుల సంపదలను రెట్టింపు చేయడానికి మోడీ ప్రభుత్వం పని చేసిందని విమర్శించారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని కూడా ఆదాని అంబానీ లాంటి పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం దేశ ఆర్థిక వ్యవస్థను వారి స్వలాభం కోసం బిజెపి ప్రభుత్వం తాకట్టు పెట్టారని గుర్తు చేశారు. మరొకసారి అధికారంలోకి రావటానికి అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్ట చేసి మత రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని బిజెపి ఎజెండాగా పెట్టుకొని పని చేస్తుందన్నారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూరాష్ట్రంలో అరాచక బిఆర్ఎస్ పాలను అంతమొందించారు ఇప్పుడు మిగిలిన దేశంలో మోసపూరిత బిజెపి పాలను దించాలి. దేశంలో సంపద పెంచి పేద ప్రజలకు పంచే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆయా నియోజకవర్గాల్లోని పాస్టర్‌లు పాల్గొన్నారు.

'చేనేత' పరిరక్షణకై ఇండియా కూటమిని గెలిపించాలి

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెంకట్రాములు



నవతెలంగాణ-హన్మకొండ

తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమి బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవఅధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. మోడీ సర్కార్ బట్టల మిల్లుల అధిపతులకు లాభాలు చేకూర్చేందుకు చేనేతరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసినందున చేనేతమనుగడకే ముప్పు వాటిల్లిందన్నారు. గతంలో ఉన్న ఆల్ ఇండియా హైండ్లూమ్ బోర్డ్ ను, నేతన్నలకు సంక్షేమ పథకాలను రద్దు చేయడం, నూలు, పట్టు, రంగులు, రసాయనాలు, ముడి సరుకులపై, చేనేత వస్త్రాలపై జిఎస్టి పేరుతో పన్నులువిధించడంతో దేశవ్యాప్తంగా చేనేత్‌పై ఆధారపడిన కోటికి పైగా కుటుంబాల మనుగడే ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నేతన్నలు ఉపాధి కోల్పోయి పనులు లేక ఆర్థికంగా చితికిపోయి అనారోగ్యాల పాలై అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డ పాలకుల్లో స్పందన లేదన్నారు.

రూ.45 లక్షల కోట్ల కేంద్ర భారీ బడ్జెట్లో బిక్షం వేసినట్లు కేవలం రూ. 200కోట్లు మాత్రమే చేనేతకు కేటాయించి చేనేతను నిర్మూలించేందుకే కంకణం కట్టుకొని నేతన్నల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వారికి ఈ ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. చేనేతకు చేయూతనందిస్తామని హామీ ఇచ్చిన ఇండియా కూటమి బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల గెలిపించాలని నేతన్నలకు చేనేత శ్రేయోభిలాషులకు ప్రజలందరికి వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

మాజీ సర్పంచ్ వీరేందర్ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన బొంత లచ్చుమ్మ (75), వల్లెపు మల్లయ్య (75) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అమ్మిర్‌షెట్టి వీరేందర్ శుక్రవారం మృతుల కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి మూడు వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు నరసింహులు గౌడ్, ఉపాధ్యక్షుడు సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్, వీరన్న, ఐలయ్య, యాదగిరి, శ్రీనివాస్, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్‌ను గెలిపించాలి

- సీపీఎం మండల నాయకులు బాణాల రాజన్న



నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుండి సీపీఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలిపించాలని సీపీఎం పార్టీ మండల నాయకులు బాణాల రాజన్న కోరారు. శుక్రవారం మరిపెడ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో సీపీఎం సంపూర్ణ మద్దతును తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు.దేశంలోమతోన్మాదం పెరిగిపోయి ప్రమాదకరమైన పరిస్థితిలో దేశం ఉందని, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థిగా బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు డోర్నకల్ మండల కార్యదర్శి ఉప్పునపల్లి శ్రీనివాసరావు, కందాల రమేష్, ఆల్లి శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్, కొరవి, డోర్నకల్, మరిపెడ, నరసింహులపేట, దంతాలపల్లి, చిన్నగూడూర్, మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.



బీజేపీని ఓడించి కావ్య గెలుపుకు కృషి చేద్దాం

- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి
- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మతోన్మాద బీజేపీని ఓడించాలని పాలకుర్తి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. శుక్రవారం సీపీఐ బలపరిచిన వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కావ్య గెలుపుకై నియోజకవర్గం సమావేశం తొర్రూర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 10సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి దేశాన్ని సర్వనాశనం చేసిందని దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కూడా ప్రైవేటుపరం చేసిందన్నారు. రాజ్యాంగ హక్కులను పూర్తిగా కాలరాసి దళితులు, మైనార్టీలు, మహిళలపై దాడులు చేస్తూ అనేక రకాలుగా తన మనువాద సిద్ధాంతంతో పరిపాలన కొనసాగించిందన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు ప్రజాధనాన్ని అప్పనంగా అప్పజెప్పిందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి దేశంలో ఇండియా కూటమిని గెలిపించాలని వారు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, బెల్లి సంపత్, బసవ రామచంద్రం, ఇంటి వెంకట్ రెడ్డి, గడ్డం యాదగిరి, పయ్యావుల బిక్షపతి, కాసర్ల యాదవ రెడ్డిలతోపాటు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

బలరాం నాయక్‌ను గెలిపించాలి

- సీపీఐ మండల కార్యదర్శి వరిపల్లి వెంకన్న



నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుపై ప్రతి ఒక్కరు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి వారిపల్లి వెంకన్న అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీరామగిరి గ్రామ శివారు వెంకటాపురం గ్రామంలో ఇండియా కూటమి బలపరిచిన ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్‌ను గెలిపించుకుంటే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కామ్రేడ్ తూటి వెంకటరెడ్డి, గంట నాగన్న, తోటి సునీత, కొండేటి సుధారాణి, బుర్ర సోమిరెడ్డి, మీరు యాదమ్మ, బుర్ర సరూప, తూటి యాదగిరి రెడ్డి, పంజాల యాకన్న, బుర్ర సత్తిరెడ్డి, మాదం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



దేశాన్ని బీజేపీ మిత్ర పక్షాల నుండి కాపాడుకుందాం

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనురాధ

నవతెలంగాణ-బయ్యారం

దేశ ప్రజలు 140 కోట్ల మంది ప్రజల కడుపులు కొట్టి కార్పొరేట్ సంస్థల కడుపులు నింపటానికి ముస్లిం, క్రిస్టియన్, మైనారిటీ అనే విద్వేషాలను రెచ్చగొడుగుతున్నారని ఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనురాధ అన్నారు.కార్పొరేట్లను బిజెపి,మోడీ పెంచి పోషిస్తున్నారని పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలను పెంచడం,దేశ ప్రజల సంపదతో ఏర్పాటు చేసిన పరిశ్రమలను, సంస్థలను వనరులను, ఖనిజ సంపదలను అంబానీ, అదాని లాంటి గుజరాత్ కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆమె వివరించారు. పీడిత ప్రజల కోసం పని చేస్తున్న మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ మురళి కృష్ణకు ఐఎఫ్‌టీయూ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనురాధ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలోని పెంకు ఫ్యాక్టరీలలో శుక్రవారం తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర అధ్యక్షులు జే.సీతారామయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన జనరల్ బాడీలలో అనురాధ పాల్గొని ప్రసంగించారు. జిల్లాలోని సాంబశివ, మాత వైష్ణవి, పూర్ణ, వెంకటేశ్వర, విజయలక్ష్మి, వాసవి సునీల్ ఫ్యాక్టరీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దుచేసిందని, ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి కోట్లాది ఉద్యోగాలు ఊడబీకిందని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం మద్దతు ధరలను రైతులకు అందిస్తానని స్విస్ బ్యాంకులో దాచిన నల్ల డబ్బును తెచ్చి ఇంటికి 15 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చిన మోడీ దేశ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. దేశానికి బీజేపీ దాని మిత్రపక్షాలు అత్యంత ప్రమాదకరంగా మారిన దశలో ఎన్నికలలో ప్రజలు బీజేపీ దాని మద్దతు దారులను ఓడించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎండి. రాసుద్దీన్, టైల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఏపూరి వీరభద్రం, కంబాల లింగయ్య, వైబాగుల శ్రీనివాసు, పాష, సంక్రు, సాంబ, శ్రీనివాసు, ఆదినారాయణ, సింహాచలం, శ్రీరాములు, స్వరూప, రవీందర్, సత్యవతి, శంకర్, రామారావు, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీ అభ్యర్థిని గెలిపించాలి

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని చర్లపల్లి, బండ్లకుంట గ్రామాలకు చెందిన ఉపాధి కూలీల పని ప్రదేశాలలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ మురళీకృష్ణ కుండ గుర్తును గెలిపించాలని కోరుతూ శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందగిరి వెంకటేశ్వర్లు, యాకన్న, రామచంద్ర మురళి, తాటి వీరన్న కారం అంజమ్మ తాటి భద్రమ్మ, బిక్షం, సంసారమ్మ, రాములు, బాలు తదితరులు పాల్గొన్నారు.



మతతత్వ బీజేపీ నుండి దేశాన్ని రక్షించాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- వామపక్ష నాయకులు విశ్వేశ్వరరావు, విజయ సారథి,





నవతెలంగాణ-తొర్రూరు

భారతదేశం ప్రమాదంలో ఉందని, బీజేపీ కబంధహస్తాల నుండి కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని తొర్రూరు కేంద్రంలో శుక్రవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బస్టాండ్, అన్నారం రోడ్డు, గాంధీ సెంటర్, కూరగాయల మార్కెట్, కంటాయపాలెం రోడ్డు మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ పాలనలో దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తామని, రాజ్యాంగాన్ని మార్చేస్తామని బిజెపి నాయకులు బహిరంగ సభల్లో చెప్పడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని తరిమికొట్టినట్లు దేశానికి అత్యంత ప్రమాదకరమైన బిజెపి ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఎన్నికల కోడ్ వలన ఆగిపోయాయని ఎన్నికలు కాగానే కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని తెలిపారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తుందన్నారు. దేశసంపదను ఆదాని అంబానీలకు మోడీ కట్టబెడుతున్నారని విమర్శించారు. దేశంలో 27 లక్షల మంది ఉద్యోగాలు పోయాయని, కోట్లాది మంది నిరుద్యోగులు పెరిగిపోయారని అన్నారు. ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని, రైతు వ్యతిరేక చట్టాలు తీసుకురావడం వలన 780 మంది రైతులు ఆత్మ బలిదానం చేశారని, మణిపూర్‌లో జరిగిన మారణహోమం ప్రపంచానికి తెలియకుండా మోడీ ప్రభుత్వం చేసిందని, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీలు రక్షించబడాలంటే బిజెపి అధికారంలోకి రాకూడదని అన్నారు. రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలకు సీపీఐ మద్దతు ఇస్తుందని తెలిపారు. సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ని ఇంటికి పంపించింది వామపక్ష పార్టీలేనని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని 10 సంవత్సరాలుగా కేసీఆర్ కుటుంబం దోచుకుందని, 11 వేల కోట్ల రూపాయలు బీఆర్ఎస్ పార్టీ ఖాతాల్లో ఉన్నాయని ఆరోపించారు. ఇదంతా ప్రజల డబ్బు కాదా..? అని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయటానికి బీఆర్ఎస్, బీజేపీలు కుట్ర చేస్తున్నాయన్నారు. సీపీఐ (ఎం) జిల్లా నాయకులు పాలకుర్తి నియోజకవర్గంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, మినీ ట్యాంక్ బండ్, ఎస్‌టిఓ, ఫైర్‌స్టేషన్, వంద పడకల ఆసుపత్రి, వంటి ప్రధాన సమస్యలు పేరుకుపోయాయని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవ చూపి సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రం అయినప్పటికీ అందుకు సరిపడా కార్యాలయాలు లేక ప్రజలు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సీపీఎం, సీపీఐ మండల కార్యదర్శులు ఎండి యాకుబ్, బంధు మహేందర్‌ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ రామచంద్రయ్య సురేందర్ రెడ్డి, పెదగాని సోమయ్య సంచు సంతోష్, జీడి ఎల్లయ్య గాజు యాకయ్య మాచర్ల సారయ్య, చిట్యాల సోమన్న, సోమసత్యం కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు సోమరాజశేఖర్, హెూమ బిక్షపతి, జమ్మల శ్రీను, మార్క సాంబయ్య, గణపురం లక్ష్మణ్, మంగళపల్లి మల్లయ్య, ప్రభాకర్, చారి, దుర్గయ్య, ఆమీర్, ప్రజానాట్యమండలి కళాకారులు ఆరెల్లి రవి, బోరా స్వామి, కేతరాజు పుల్లయ్య, గజ్జి రామ్మూర్తి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక మోడీ పాలనకు బై... బై... చెప్పండి

- ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ



నవతెలంగాణ-తొర్రూరు

గత పది సంవత్సరాలు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం చలాయించిన బీజేపీ, బీఆర్ఎస్ 90 శాతం జనాభా ఉన్న బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా అణిచివేయడం జరిగిందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ చైర్మన్, ప్రముఖ ఆర్థిక, సామాజికవేత్త ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని తొరూరు పట్టణం చైతన్య కళా సమాఖ్య వేదికలో నిర్వహించిన విలేకరుల సమక్షంలో ఆయన మాట్లాడారు. ఇటీవల శాసనసభ ఎన్నికల్లో ఆత్మగౌరవం నిలబడే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని మార్చిన ప్రజలు కేంద్రంలో కూడా మార్పు కోసం ప్రజలు ఓటు వేయాలని కోరుతూ రెండు పేజీల కరపత్రం ప్రొఫెసర్ వెంకటనారాయణతో పాటు ప్రొఫెసర్ వడ్డే రవీందర్, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ల సంఘం జనరల్ సెక్రెటరీ, డాక్టర్ సంగని మల్లేశ్వర్, పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షులు, వెంకటాచారి (రిటైర్డ్ ఉద్యోగి), దొంగరి శంకర్, తుమ్మ నాగేశ్వర్ (రిటైర్డ్ ఉపాధ్యాయుడు), తాటికాయల రాణి, భూతం భరత్ కుమార్, నల్ల మౌళి తదితరులతో కలిసి ఆవిష్కరించారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు తెలంగాణను ఏలుకొని, దోచుకుని రాష్ట్రానికి ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పుల చేసిన కల్వకుంట్ల ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పార్టీని ఇటీవల శాసనసభ ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టి ఓడించారని అలాగే గత పది సంవత్సరాల నుండి కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలుపరచిన ఆర్థిక, సామాజిక విధానాల ద్వారా ప్రజల బ్రతుకులు తిరోగమన దిశలో ఉన్నాయని ప్రొఫెసర్ కూరపాటి ఎద్దేవ చేశారు. జీఎస్టీ, పెట్రోలు, డీజిల్, గ్యాస్ మొదలగు వందలాది నిత్యవసర వస్తువులపై అత్యధిక పన్నులను విధించి ప్రతి సంవత్సరం 70 లక్షల కోట్ల రూపాయలు వసూలు చేసి కుబేరుల ఆస్తులను పెంచడం జరిగిందని, పేద వర్గాలకు అవసరమైన ఉద్యోగ, ఉపాధి, విద్యా రంగాలను ప్రైవేటీకరించి దేశంలోని 90 శాతం జనాభాను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి వేశారని ఇలాంటి ప్రజా వ్యతిరేక నరేంద్ర మోడీ పాలనకు బై బై తెలపాలని కోరారు. తప్పిదారి మరొకసారి అధికారం ఇస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు జీవితకాలం బానిసలుగా ఉండే స్థితికి చేరుకుంటారని ఆయన హెచ్చరించారు. గత పది సంవత్సరాల కాలంలో దేశంలో దాదాపు 8 లక్షల మంది పేద రైతులు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ స్వామినాథన్ కమిషన్ సిఫారసులకు ప్రకారం వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతుధర ప్రకటించి చట్టబద్ధత కూడా కల్పించలేని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వాన్ని వెంటనే సాగనంపాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. నరేంద్ర మోడీ అమలు పరుస్తున్న ప్రజా వ్యతిరేక తిరోగమన ఆర్థిక విధానాలను తృప్తి కొట్టాలని ఆ దిశలో ఇండియా బ్లాక్ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి ప్రభుత్వ మార్పిడికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ కేంద్రంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉన్నప్పటికీ భర్తీ చేయకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేసుకోవడానికి ఒక పటిష్టమైన రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

ఉపాధి పనులను నిర్వీర్యం చేయడానికి మోడీ కుట్ర

- ఏఐపీకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమ్మగాని సత్యం



నవతెలంగాణ-బయ్యారం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఉమ్మగాని సత్యం పేర్కొన్నారు. శుక్రవారం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ, సంఘం రాష్ట్ర కమిటీ పిలుపును అనుసరించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మండలంలోని కోటగుడ్డ గ్రామ రెవిన్యూ పరిధిలో సంఘం ప్రతినిధి బృందం సర్వే చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మగాని సత్యం, సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. ఈజీఎస్ పథకాన్ని ఆనాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం గ్రామీణ పేదరికం ఎదుర్కొనుటకు సుమారు లక్ష కోట్లతో ప్రారంభిస్తే ఈనాటి బిజెపి మోడీ ప్రభుత్వం 80,000 కోట్లకు కుదించింది క్రమేపి ఈ పథకానికి నిధులను తగ్గిస్తూ అంతిమంగా ఈ పథకాన్ని రద్దు చేయుటకు కుట్ర పన్నిందని విమర్శించారు. ఈ పథకాన్ని రద్దు కాకుండా మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన పోరాటం చేయాలన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో బిజెపి మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని వారు పిలుపు నిచ్చారు. ఈ పథకాన్ని వ్యవసాయ రంగానికి విస్తరించి రైతాంగాన్ని, వ్యవసాయరంగాన్ని కాపాడాలన్నారు. తద్వారా ఆహార భద్రత సమకూరుతుందని అన్నారు. వంద రోజులకు బదులు 200 రోజులకు ఈ పనిని పెంచాలన్నారు. అలాగే కొలతలు లేకుండా రోజుకు 600 కూలీ ఇస్తూ పని ప్రదేశంలో టెంట్ సౌకర్యం, మెడికల్ కిట్లు, మజ్జిగ, మంచినీరు ప్యాకెట్లు వగైరా సరఫరా చేయాలన్నారు. అలాగే అకౌంట్లు మారిన వారికి, పాత బకాయిలు ఉన్న వారికి తక్షణమే బిల్లులు చెల్లించాలన్నారు. వారం వారం బట్వాడా కచ్చితంగా బకాయి లేకుండా చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసయ్య మోహన్రావు, కృష్ణవేణి, విజయ తదితరులు పాల్గొన్నారు.



మతతత్వ బీజేపీ రాజకీయాలకు బుద్ధి చెప్పాలి : సీపీఐ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

బీజేపీ మతతత్వ రాజకీయాలకు బుద్ధి చెప్పాలని సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మహమూద్ పట్నం మూల స్తంభం, తౌర్య తండాలలో సీపీఐ బలపరిచిన మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపుకై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ దేశంలో మోడీ నేతృత్వంలోని బిజెపి సర్కార్ 10 సంవత్సరాల పాలనలో మతాల పేరుతో, కులాల పేరుతో ఘర్షణలు సృష్టించి దాడులకు పాల్పడింది తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ప్రజా సంపద, జాతీయ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పగించింది తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. లాభాల బాటలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చేలా బీజేపీ ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరించిందన్నారు. సంస్కరణల పేరుతో కార్మికులు సాధించుకున్న చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా మారుస్తుందన్నారు.రాష్ట్రపునర్ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలైన బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని పొందు పరిచినప్పటికీ వాటిని అమలు చేయకుండా బిజెపి నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. విభజనహామీల కోసం బీఆర్ఎస్ పార్లమెంటులో పోరాడలేదని ఆగ్రహం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ, కార్మిక చట్టాల అమలు కోసం సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కాసు సాయి చరణ్, ఎస్కే ఇమామ్, చక్రు, సోమల పాల్గొన్నారు.

న్యాయం చేయాలని పూజారి నిరసన

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పూజారి వినుకొండ కృష్ణమాచార్యులు తమకు న్యాయం చేయాలని రెండు రోజులుగా గుడి ముందు నిరసన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ తమ తండ్రి పార్థసారధిచార్యులు ఆయుర్వేద వైద్యాధికారిగా పదవి విరమణ పొందారు. తండ్రి చిన్నతనంలో నుంచే స్వతంత్ర సమరయోధుడిగా గుర్తింపు ఉండడంతో తమకు రూ. 32 లక్షలు వచ్చాయి. మా తండ్రికి ఇద్దరు కమారులు ఉండగా నాకు అందులో భాగం ఇవ్వాలని మా గ్రామంలోని పెద్దమనుషులను ఆశ్రయించి రచ్చబండ ఏర్పాటు చేశాను. ఆ సమావేశంలో వచ్చిన నగదులోమాతల్లి అనారోగ్యం కొరకు కొంతఖర్చు అయ్యాయని తమ తండ్రి తెలిపారు. నాకు వాటా ఇవ్వద్దని నేను బ్రతికి ఉన్న మరణించినట్లు ఒక లాయర్‌ను సంప్రదించి డెత్ సర్టిఫికెట్ తయారు చేశారు. వచ్చిన నగదు నుంచి ఒక్క రూపాయి ఇవ్వద్దని మా గ్రామంలోని పెద్దమనుషుల ముంగిట మాతండ్రి ప్రస్తావన చేశారు. మా బంధువులు అలా సరికాదని వచ్చిన నగదులో రూ.3,27,000 వేల రూపాయలను మా సోదరుడు నాకు ఇవ్వాలని పెద్ద మనుషుల ఆధ్వర్యంలో తీర్మానంచేశారు. అయినా మా సోదరుడు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని బాధితుడు కృష్ణమాచార్యులు న్యాయం చేయాలని కోరారు.





ఘనంగా రంగు రమేష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం కష్టపడుతున్న వారికి తగు ప్రాధాన్యత ఉంటుందని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం కడియం యువసేన నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా సీనియర్ వారియర్ రంగు రమేష్ జన్మదిన సందర్భంగా కడియం శ్రీహరి సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కడియం యువసేన అధ్యక్షులు ఎల్మకంటి నాగరాజు, ఎండీ. హఫీజ్, ఇల్లందుల విజయ్, నర్సింహులు, శివచరణ్, గోరిగే రాజు, ఎరుకల రాజు, మేకల శ్రీకాంత్, జే.రాజు తదితరులు పాల్గొన్నారు.



వెంగంపేటలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని వెంగంపేట గ్రామపంచాయతీ పరిధిలో పాల్‌తీయతండా, చక్ర తండా నుండి పలు కుటుంబాలు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. స్వచ్ఛందంగా మాజీ గ్రామ సర్పంచ్ కట్ల భవాని విష్ణు, ఉపసర్పంచ్ బొమ్మగాని దుర్గయ్యలను జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నూనవత్ రాధ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి,రమేష్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు పార్టీలో చేరినవారిని ఉద్దేశించి మాట్లాడుతూ అత్యధిక మెజారిటీతో ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ ఋణం తీర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సూర్యనారాయణ, రాఘవ రెడ్డి, యాదగిరి, వెంకట్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, మాజీ బ్లాక్ అధ్యక్షులు కంకటి ఉప్పలయ్య, కన్నెబోయిన వెంకన్న, పెసరి శివ, హెచ్చు శివ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం : శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో ఇంటర్ మీడియట్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మోడల్ స్కూల్స్ అండ్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశం 2024-25 అడ్మిషన్లు నేటి నుండి ప్రారంభమయ్యాయని, ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా అడ్మిషన్లు తీసుకోవడంతో పాటు హాస్టల్ వసతి, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు అందజేయనున్నట్లు తెలిపారు. అడ్మిషన్లు ఈనెల 31 వరకు ఉంటాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

గాయపడిన కార్యకర్తకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో గాయపడిన కాంగ్రెస్ కార్యకర్త మహంకాళి సాయి మల్లును శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమన్న గౌడ్, చెవిటి సుధాకర్‌లు హాస్పిటల్‌లో పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌లో ఇలా జరగడం దారుణమని, ఇలాంటివి ప్రోత్సహించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామాధ్యక్షుడు సోమిరెడ్డి, గ్రామ పార్టీ ఇన్‌చార్జ్ మెరుగు మల్లేశం గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రజక ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-పెద్దవంగర

పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన రజక విద్యార్థుల నుంచి ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా రజక ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు మాచర్ల రవి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, వార్షిక పరీక్షల్లో 9 జీపీఏ, అంతకు మించి జీపీఏ సాధించిన రజక విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. వివరాల కోసం 9441687258, 8309450950, 9441454284 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

బీజేపీని అంతం చేయడమే ఇండియా కూటమి పంతం

- బలరాం నాయక్ గెలుపుకు కాంగ్రెస్, సీపీఎం విస్తృత ప్రచారం

నవతెలంగాణ-గార్ల

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, మతోన్మాద వ్యతిరేక విధానాలను ఎండగట్టి మే 13న జరగనున్న ఎంపి ఎన్నికలలో బీజేపీని అంతం చేయడమే ఇండియా కూటమి లక్ష్యం అని కాంగ్రెస్ మండల నాయకులు ఇందుర్తి వెంకటరెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. మానుకోట ఎంపిగా సీపీ, సీపీఎం పార్టీలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో ఊర కుంట, సంద్రకుంట చెరువులలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద శుక్రవారం అయా పార్టీల నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వామపక్షాల మద్దతుతో వలస కూలీల కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ మళ్ళీ అధికారంలోకి చేస్తే ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచి, దేశ వ్యాప్తంగా అసంఘటిత రంగాలలో పని చేస్తున్న కార్మికులకు 400 రూపాయలు కనీస వేత



నంగా చెల్లిస్తామని గ్యారంటీ కార్డులో హామీ ఇచ్చినట్లు చెప్పారు. కులాలు, మతాలు, ప్రాంతీయ విభేదాలతో దేశంలో కల్లోలం సృష్టిస్తున్న బిజెపి దశాబ్ద కాలం పాలనకు ఈ ఎన్నికలలో ప్రజలు గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. అనేక మంది బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన సాగించారని ఎంపి ఎన్నికలలో బీఆర్ఎస్‌ను గెలిపిస్తే కేంద్రంలో బిజెపి పార్టీకి మద్దతు ఇస్తారని ప్రజలు ఇప్పటికే అర్థం చేసుకున్నారని కాంగ్రెస్ హామీల అమలుపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదని హితవు పలికారు.

ఈ సారి ఎన్నికలలో బిజెపి గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తారని, దళిత, గిరిజనులు, ముస్లిం, మైనారిటీల హక్కులు హరించి పోతాయాని ప్రజలు గురించి బలరాం నాయక్ గెలుపు గెలిపించి ప్రజాస్వామ్యానికి ఊపిరి పోయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో అయా పార్టీల జిల్లా, మండల, గ్రామ నాయకులు భూక్య హరి నాయక్, విపి వెంకటేశ్వర్లు, యం.నాగమణి, సిహెచ్.ఎల్లయ్య, బి.నవీన్, పి.బిక్షపతి, కె.వీరన్న, వి.కొండయ్య, వి.శేఖర్, కె.బాల, బి.నరేష్, వీరభద్రం, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ ఇండియా కూటమి సన్నాహక సమావేశం

నవతెలంగాణ-గార్ల

ఇండియా కూటమి బలపరుస్తున్న మానుకోట ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ నేడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్వర్యంలో నిర్వహించనున్న ద్విచక్ర వాహనాల ర్యాలీని జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండలాధ్యక్షులు ధనియాకుల రామారావు కోరారు. స్దానిక కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నాయకులతో నిర్వహించిన ద్విచక్ర వాహనాల ర్యాలీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. స్దానిక నెహ్రూ సెంటర్ నుండి ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్న ద్విచక్ర వాహనాల ర్యాలీ పెద్దకిష్టాపురం,చిన్నకిష్టాపురం, సత్యనారాయణపురం సెంటర్, గుంపెళ్ళ గూడెం, ముల్కనూరు, దుబ్బగూడెం మీదుగా గార్లకు చేరుకుంటుందని చెప్పారు. ఈ ద్విచక్ర వాహనాల ర్యాలీలో ఎంపి అభ్యర్థి పోరిక బలరాం నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి, నియోజకవర్గ కో-అర్డినేటర్ వెన్నం శ్రీ కాంత్ రెడ్డి, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీల జిల్లా, మండల నాయకులు పాల్గొంటున్న ఈ ర్యాలీలో అయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈసమావేశంలో సీపీఐ, సీపీఎం పార్టీల జిల్లా, మండల నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, జె.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేయవద్దు

- ప్రభుత్వ ఇన్‌చార్జ్ వైద్య అధికారి డాక్టర్ రాజకుమార్ జాదవ్

నవతెలంగాణ-గార్ల

గ్రామీణ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేయవద్దని ప్రథమ చికిత్స వరకే వైద్యం చేయాలని ప్రభుత్వ ఇన్‌చార్జ్ వైద్య అధికారి డాక్టర్ రాజకుమార్ జాదవ్ అన్నారు. జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు స్థానిక సిహెచ్‌సి వైద్య కేంద్రంలో శుక్రవారం గ్రామీణ వైద్యులకు ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజకుమార్ జాదవ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు సెలైన్‌లు పెట్టవద్దని, ఇంజక్షన్లు చేయవద్దని, ప్రిస్క్రిప్షన్, ఎక్స్‌రే, రక్త పరీక్షలకు సిఫారసు చేయవద్దని సూచించారు. ప్రథమ చికిత్స కేంద్రాలలో డాక్టర్ అని బోర్డులపై రాయవద్దని, ల్యాబ్‌లలో పిఓపిలు చేయవద్దని, యాంటిబయోటిక్స్, స్టెరాయిడ్‌లు ఇవ్వవద్దని సత్ ప్రవర్తన, సేవా భావంతో కూడిన ప్రథమ చికిత్సను మాత్రమే ప్రజలకు అందించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందిస్తే జిల్లా అధికారులు క్లినిక్‌లపై దాడులు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. నిరంతరం గ్రామీణ ప్రాంతాలలో ఉంటే పియంపిలు ప్రభుత్వ హాస్పిటల్‌లో సాధారణ ప్రసవాలను ప్రోత్సాహించేందుకు తోడ్పాటును అందించాలని, ప్రభుత్వ హాస్పిటల్‌లలో ఉచితంగా అందిస్తున్న అన్ని రకాల వైద్య సదుపాయాలను రోగులకు వివరించి ప్రభుత్వ హాస్పిటల్‌లకు రోగులను పంపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సదస్సులో వైద్య సిబ్బంది ఇస్మాయిల్, సక్కుబాయి, రాధాకృష్ణ, గ్రామీణ వైద్యులు జితేందర్ అగర్వాల్, శ్రీనివాస్, కొండల్ రావు, కమాల్ అగర్వాల్, జిలాని, శ్రీధర్, చంద్రశేఖర్, జి.రాము, ముఖేష్, వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, మదర్, అనిల్, బాపనయ్య చారి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

టాటాఏస్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 12 క్వింటాల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. మండలంలోని కర్కాల గ్రామం వద్ద టాటా ఏసీ వాహనంలో 12 క్వింటాల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకుని, మాడోత్ ప్రవీణ్, కేదావత్ రమేష్ అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి 'తోటకూరి' ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన గద్దల మైసమ్మ (80) వృద్ధాప్యంతో శుక్రవారం మృతిచెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, మైసమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, వారి కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గ్రామాధ్యక్షుడు రవి, ప్రభాకర్, సోమయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల స్వామి, సుధాకర్, చింత భాస్కర్, పాలబిందెల సంపత్, కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాసోజు సోమాచారి పాల్గొన్నారు.



పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ చర్యలు

- 48 గంటల ముందు ఎన్నికల ప్రచారం నిలిపి వేయాలి
- ఈవీఎంల తరలింపుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు లోక్‌సభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ అదనపు కలెక్టర్‌లు పింకేష్ కుమార్ రోహిత్ సింగ్‌లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈసందర్బంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు శుక్రవారంతో ముగిసినం దున పోస్టల్ బ్యాలెట్‌లను పార్లమెంటు నియోజకవర్గం కౌంటింగ్ కేంద్రాల స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపర్చాలని సూచించారు. ఎన్నికల ప్రచార సమయం ముగిసిన తరువాత ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా కట్టుదిట్ట మైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని, వాటిపై సీ విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం వివరాల నివేదికను సమర్పించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఉండాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత సంబంధిత నివేదికలు తయారు చేసి పోలింగ్ సామాగ్రితో రిసెప్షన్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ వరకు ఈవీఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లో ఈవిఎం యంత్రాలను భద్రపరిచి సీల్ చేయాలని అన్నారు.

అనంతరం జిల్లాకలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అవసరమైతే అదరపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో 869 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 162 పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం నిర్వహించే మాక్ పోల్ నివేదిక, ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదికలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిసెప్షన్ కేంద్రం నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూములకు పోలింగ్ ఈవీఎం యంత్రాలు తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన మేర అదనపు సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన టేబుల్లు ఏర్పాటు చేయాలని, ప్రతి టేబుల్ వద్ద పోలింగ్ కేంద్రాల వివరాలు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు.సెక్టార్ అధికారులు ఈవీఎం యంత్రాలు ఎట్టి పరిస్థితులలో వాహనంలో నుంచి బయటకు తీయవద్దని, పోలింగ్ కేంద్రంలో ఈవీఎం యంత్రాలు మరమత్తుకు గురైనప్పుడు మాత్రమే సెక్టార్ అధికారులు ఈవీఎం యంత్రాలను రీప్లేస్ చేయాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్‌కు ఈవిఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు, ఆర్డీవోలు జనగామ, స్టేషన్‌ఘన్పూర్ ఆర్డీవోలు దేవరాయి కొమరయ్య, డిఎస్ వెంకన్న, కలెక్టరేట్ ఏవో రవీందర్, ఎన్నికల సెక్షన్ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సైలెన్స్ పీరియడ్ పాటించాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా నుంచి జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ చిత్రా మిశ్రా,అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి.శ్రీజలతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌హాల్ నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో307 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 154 పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. మాక్ పోల్ నివేదిక, ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదికలు సకాలంలో అందించాలన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలింగ్ అనంతరం ఈవీఎల తరలింపు కోసం వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు. ఆర్డీఓ కే.సత్యాపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్‌గా పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు. సైలెన్స్ పిరియడ్‌లో ఫలితాలను ప్రభావితం చేసేవార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలులేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించామనిన్నారు. సైలెన్స్ పీరియడ్‌లో స్థానికులు మాత్రమే ఉండాలని, స్థానికేతరులు లాడ్జిలను ఖాళీ చేసి సొంత ప్రాంతాలకు వెళ్లిపోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ నెల 12,13వ తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని అన్నారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధృవీకరణ పొందాలన్నారు.

2019 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణలో విధులు నిర్వహించే 2462 మంది సిబ్బందికి పోస్టల్ బాలేట్ జారీ చేయగా 2019 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని ఈవియం గోదాంలో జరుగుతున్న పోస్టల్ బాలేట్ ప్రక్రియను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని, ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా, అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని శ్రీజతో కలిసి పరిశీలించారు. చివరి రోజున 109మంది ఓటుహక్కు వినియోగించుకోగా మొత్తం 2019 మంది ఓటు వేశారని 82 శాతం నమోదైనట్లు తెలిపారు.

పటిష్టమైన ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ

పార్లమెంటు న్నికలను నిష్పక్షపాతంగా శాంతియుతంగా నిర్వహించడమే లక్ష్యమని జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ అన్నారు. 13న పార్లమెంట్ ఎన్నికలు జరగనుండగా ఎన్నికల నియమావళిని అనుసరించి ఓటింగ్ జరిగే రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ బూత్ వద్ద క్యూలైన్‌ఏర్పాట్లు సరిగ్గానిర్వహించాలన్నారు. పోలింగ్ బూత్ వద్ద కట్టుదిట్టమైన రక్షణ ఏర్పాటు చేయాలన్నారు. అల్లర్ల నిరోధక పరికరాలను తీసుకెళ్లాలనీ, సెల్‌ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ సామాగ్రి పోలింగ్ బూత్‌లోకి అనుమతించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే ప్రిసైడింగ్ అధికారి, సెక్టార్ ఆఫీసర్ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలన్నారు. బ్యాలెట్ బాక్సులు, పేపర్లు ఈవీఎంల భద్రతకు పటిష్ట నిఘా పెట్టాలన్నారు. పోలింగ్ బూత్‌లోకి పోటీ చేస్తున్న అభ్యర్థి, వారి ఏజెంట్‌లకు మాత్రమే అనుమతి ఉంటుందని అన్నారు. ఎలాంటి భయం లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు.

ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

13న జరిగే ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాల్‌లో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. 12వ తేదీనే పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని, పోలింగ్ సిబ్బందికి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. మైక్రో లెవల్ ప్లానింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులకు మల్టి పర్పస్ సిబ్బందిని కేటాయించాలని పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంతో పాటు, పోలింగ్ కేంద్రాల్లో, రిసెరప్షన్ కేంద్రంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు.

ప్రధాన వైద్య శాలలో అత్యవసర వార్డు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటుతో పాటు తగినన్ని మందులు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ ఏర్పాటు చేయాలని,ఫైరింజన్ అందుబాటులో ఉంచాలని సూచించారు.



భూపాలపల్లి మున్సిపాల్టీ పరిధిలో 48 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని, ఒక్కరోజు ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలన్నారు. జిల్లాలో 9 మోడల్ పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వీఐపీలు వచ్చే పోలింగ్ కేంద్రాల్లో తగుజాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున 3 బీయులు ఏర్పాటు చేయనున్నందున 13వ తేదీ ఉదయం 5:30 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభిం చాలన్నారు. పోలింగ్ యంత్రాలను పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి 279 ప్రత్యేక ఆటోలను ఏర్పాటు చేశామని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు 12వ తేదీన వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఆర్డిఓ మంగిలాల్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుకు సహకరించాలి : డీఎస్పీ

చిట్యాల : మే 13న పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో సీఐ సర్కిల్ పరిధి ఎస్ఐలతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఎన్నికలకు 48 గంటలు ముందు ఎన్నికల తర్వాత పాటించాల్సిన నియమాలను వివరించారు. 11వ తేదీన సాయంత్రం లోపు ప్రచారం ముగుస్తుంది అని నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకి 100 మీటర్ల వెలుపల ఎవర్ని పార్టీ ప్రచారాలు చేయకుండా చూడాలని, తదితర అంశాలపై వివరిచంఆరు. ఓటింగ్ రోజు పోలీసులకు పోలింగ్ సిబ్బందికి సహకరించాలని అన్నారు. సీఐ మల్లేష్ యాదవ్ సర్కిల్ పరిధిలోని వివిధ మండలాల ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

గణపురం : ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్‌లో పాల్గొనే ఓటర్లకు అన్ని సదుపాయాలు కల్పించాలని ఎంసీసీ నోడల్ ఆఫీసర్, డీఆర్డీఓ నరేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని బుద్దారం గ్రామంలో జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఆయన మాట్లాడారు. పోలింగ్ పర్సంటేజ్ పెరిగే విధంగా ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు.

ఓటు వేయడానికి వస్తున్నా ప్రజలకు త్రాగునీరు, టెంటు లాంటి సదుపాయాలను కల్పించాలన్నారు. ఉదయం పూటే వద్ధులు బాలింతలు గర్భిణీ స్త్రీలు, వికలాంగులు ఓటు వేసే విధంగా చూడాలన్నారు. అనంతరం బుద్దారం గ్రామ నర్సరీని పరిశీలించారు. ఎంపీడీవో భాస్కర్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, విజేందర్, భాస్కర్, కారోబార్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.



మండల కేంద్రంలో ద్విచక్ర వాహన ర్యాలీ

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని కోమటిపల్లి, అయ్యగారిపల్లి, చిన్ననాగారం, చెట్ల ముప్పారం, లక్ష్మీపురం, గ్రామాలలో తండాలలో బీజేపీ మండలాధ్యక్షుడు పంజాల దేవరాజ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై పార్లమెంట్ ప్రబారి భాస్కర్ రెడ్డి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోలేపల్లి వెంకటేశ్వర్లు, మండల కోఆర్డినేటర్ బోడ వెంకన్న, జిల్లా నాయకుడు రాగుల రాజేష్, కాన్సాని ప్రభాకర్ రెడ్డి, దుంపల సందీప్, కూల యాకన్న, మట్ట ప్రభాకర్, భూక్య రాజ్ కుమార్, మాడుగుల దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

గుడుంబా స్వాధీనం - కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

మండలంలోని అంజనాపురం గ్రామ సమీపంలో శుక్రవారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇదే గ్రామానికి గుగులోత్ శాంతి ఇంటి వద్ద అమ్మకానికి సిద్ధంగా ఉంచిన ప్రభుత్వ నిషేధిత ఆరు లీటర్లు గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు. పట్టుబడిన నాటు సారా విలువ రూ.2400 ఉంటుందని తెలిపారు.

'ఆకుతోట అన్వేష్' జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలో అబ్బపూర్ గ్రామంలో చెందిన ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ కోశాధికారి ఆకుతోట అన్వేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క తనయుడు మహబూబాబాద్ పార్లమెంటు ఇన్చార్జి దనసరి సూర్య పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేపాల్ రావు, జిల్లా అధికార ప్రతినిధి సుమన్ రెడ్డి, మహిపాల్‌రెడ్డి, రాజు, తిరుమల్, రజినీకర్, చందు, రాకేష్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





హనుమాన్ భక్తుల మాలాధారణ

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని కొనయమాకులలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో అక్షయ తతీయ తిథిని పురస్కరించుకొని దాదాపు వెయ్యి మందికి పైగా 21రోజుల అర్ధమండలి హనుమాన్ మాలధారణ వేసుకోవడం జరిగింధని ఆలయ అర్చకులు అయ్యప్ప శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీతా ఆనంద్ షా, కుమార్ షా పాల్గొన్నారు.

గుర్తు తెలియని శవం లభ్యం

నవతెలంగాణ-గీసుగొండ

వరంగల్ మహానగర పరిధిలోని 16వ డివిజన్ గొర్రెకుంట కట్టమల్లన్న చెరువులో శుక్రవారం గుర్తు తెలియ మహిళ శవం లభ్యమైనట్లు గీసు గొండ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ తెలిపారు. మృతు రాలు పసుపు రంగు చీర, ఎరుపు రంగు చుక్కల జాకెట్టు వేసుకొని ఉందని తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు గీసుకొండ పోలీస్ స్టేషన్ 87126 685031నెంబర్‌కు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కుమ్మరి సమ్మయ్య ఇటీవల బైక్ ప్రమాదం లో మతిచెందాడు. బాధిత కుటుంబాన్ని శుక్రవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మహాదేవపూర్ మండల నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, అధ్యక్షులు అక్బర్‌ఖాన్, జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపీపీ బి రాణిబాయి రామారావు, మాజీ జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, యూత్ అధ్య క్షులు కటకం అశోక్, మహిళా అధ్యక్షురాలు సత్యమ్మ, ఎంపీటీసీలు మమత నాగరాజు, ఆకుతోట సుధా కర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాపు, కామిడి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్,ఉపాధ్యక్షులు కోట సమ్మయ్య, పోచమల్లు,మైనార్టీ బ్లాక్ అధ్యక్షులు అశ్రర్ ఖురేషి, మైనార్టీ అధ్యక్షులు ఏజాస్,మాజీ ఉపసర్పంచ్ మోతే సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు



అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రుద్రారం గ్రామంలోని పాత రుద్రారంలో కాంగ్రెస్ కార్యకర్త జాడి మహేష్ తల్లి ఇటి వల అనారోగ్యంతో మృతిచెందింది. శుక్రవారం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ ఇన్‌చార్జి అధ్యక్షుడు సంపత్, మోతుకురి మహేష్, పగడాల చిన్న లింగయ్య చిగురు సది, సింగిల్ విండో డైరెక్టర్ సంగెం రమేష్, దుద్దిల్ల సత్యం, సంగెం సత్యనారాయణ, పొలు తిరుపతి, బాసిక రమేష్, భీముని రాజయ్య పాల్గొన్నారు.

విద్యాశాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

- యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



టెట్‌పై నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వాసుదేవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమీషనర్‌ను బాధ్యతలనుండి తొలగించాలని డిమాండ్ చేశారు. గత సెప్టెంబర్‌లో అర్ధాంతరంగా నిలిచిపోయిన పదోన్నతుల కొనసాగింపునకు ఆటంకంగా ఉన్న టెట్‌పై ఎన్సీటిఈ వివరణ తీసుకోవాలని పదేపదే చెప్పామన్నారు. దీంతో ఫిబ్రవరిలో క్లారిఫికేషన్ కోసం లేఖ రాసి రహస్యంగా ఉంచారని, ప్రధానోపాధ్యాయులకు, పనిచేస్తున్న పాఠశాలల స్థాయిలో మార్పు లేనప్పుడు పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ ఏప్రిల్ 8న వచ్చిన వివరణ లేఖను వెల్లడించట్లేదని అన్నారు. అందరినీ టెట్ కు దరఖాస్తు చేయించటం ద్వారా లక్షల రూపాయలు వధా చేయించారని అన్నారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నేతృత్వంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు ఈ నెల 3న జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్సిటిఇ) సభ్య కార్యదర్శి కెషాంగ్ వై శర్పాతో సమావేశం జరిగిందన్నారు. పిఎస్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి టెట్ అవసరం లేదని రాతపూర్వకంగా ఇచ్చిన వివరణ ఉత్తర్వుల కాపీని ఎమ్మెల్సీకి అందజేసే వరకు రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ బయటికి వెలువరించక పోవడం ఏంటని అన్నారు. మూడేండ్లుగా విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు. విద్యాశాఖలో వేలాది కోర్టు కేసులు పడటానికి కమిషనర్ అసమర్ధ వ్యవహార సరళి కారణమని ఆరోపించారు. తక్షణమే ఆయనను బాధ్యతలనుండి తప్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ముగిసేలోగా ఎన్సీటిఈ నుండి మరికొన్ని అంశాలపై వివరణ తీసుకుని ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ లో బదిలీ అయిన ఉపాధ్యాయులను ఎన్నికలు ముగిసిన వెంటనే రిలీవ్ చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలల్లో విద్యావాలంటీర్లను నియమించి ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని కోరారు. సర్వీసు పర్సన్స్‌ను నియమించాలని మోడల్ స్కూల్స్, గురుకులాల్లో వేసవి సెలవులు ముగిసేలోగా బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని అన్నారు. పెండింగ్ నాలుగు డీఏలను విడుదల చేయాలని, గత పీఆర్సీ బకాయిలతో సహా ట్రెజరీ ఆమోదం పొంది ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గోవిందరావుపేట ప్రధాన కార్యదర్శి ఎల్ దస్రు, తాడ్వాయి ప్రధాన కార్యదర్శి సుతారి పాపారావు, ఏటూరునాగారం అధ్యక్షులు పత్తిరి కిరణ్, ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ కన్వీనర్ గట్టి సురేందర్, ముంద్రాతి శ్రావణ్ కుమార్, అనంతరావు తదితరులు పాల్గొన్నారు.



కీర్తి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

- ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ మంథని నియోజకవర్గం మహాముత్తారం మండల మహిళ అధ్యక్షురాలు జాడి కీర్తి భాయి రోడ్డు ప్రమాదంలో మతి చెందడం బాధాకరమని, ఆమె మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కీర్తి బాయి రోడ్డు ప్రమాదంలో మతి చెందిన విషయం తెలుకున్న మంత్రి వెంటనే శుక్రవారం కీర్తి బాయి స్వగ్రామం పెగడపల్లికి వెళ్లి ఆమె పార్థీవదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి అధైర్య పడొద్దు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కీర్తిబాయికి ఘన నివాళి

జాడి కీర్తి భాయి రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా శుక్రవారం మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమె మతదేహంకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే శుక్రవారం ఆమె అంత్యక్రియల్లో పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకష్ణ పాల్గొన్నారు. కీర్తి బాయి మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆమెమ పార్టీ కోసం ఎలనేని కృషి చేశారని గుర్తు చేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మహాముత్తారం, కాటారం, మహదేవపూర్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న వలసలు

- ఆహ్వానిస్తున్న మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని పలు గ్రామాల నుంచి బీజేపీ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు, వలసలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మండలంలోని పెద్దతూండ్ల గ్రామ బీఆర్ఎస్ పార్టీకి చెందిన దాదాపు 20మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు జక్కు వెంకటస్వామి, మాజీ సర్పంచ్ రాజు నాయక్, విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- ఆహ్వానించిన ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ ప్రస్తుత ఎంపీటీసీ మోటాపోతుల శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ఆధ్వర్యంలో భారీ చేరికలు జరిగాయి. దాదాపు 500 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీనగర్ ఎంపీటీసీ మారగాని సరస్వతి శ్రీనివాస్, బుర్రకాయలగూడెం మాజీ సర్పంచ్ కాలియా రజితబాబు చేరారు. ధర్మరావుపేట, నగరంపల్లి, అప్పయ్యపల్లి, గాంధీనగర్, బుర్రకాయల గూడెం తదితర గ్రామాల నుంచి పలువురు భారీగా చేరారు. వారికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ రాష్ట్ర నాయకుడు దూడపాక శంకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

'బీజేపీ పాలనలో దళితులపై దాడులు'

నవతెలంగాణ-చిట్యాల

కేంద్ర బీజేపీ ప్రభుత్వ పాలనలో దళితులపై అనేక దాడులు జరుగుతున్నాయని, దళిత ద్రోహి బీజేపీకి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని దళిత సంఘం జిల్లా నాయకులు ఓరం సమ్మయ్య దొడ్డి కిష్టయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల ప్రెస్ కార్యాలయంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొట్ల రవి అధ్యక్షతన ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ... కేంద్ర బీజేపీ ప్రభుత్వం దళిత ద్రోహి ప్రభుత్వం అని విమర్శించారు. దళిత సంఘాలు బీజేపీని వ్యతిరేకించి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కడియం కావ్యను ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత పదేండ్లలో దళితులపై అనేక దాడులు జరిగినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా దళిత నాయకులు, దళిత సంఘాలు కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నేరెళ్ల సమ్మయ్య డబ్బేట అనిల్, బంజర్ల రవీందర్ యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

కోట గుళ్ళలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో శుక్రవారం హనుమాన్ మాల ధారణ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మొదట గణపతి, నందీశ్వరుని వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ మాలధారణ వ్యక్తులను అర్చకులు నరేష్ ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడించాలి

- ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి మేకల సుమన్

నవతెలంగాణ-గణపురం

రాజ్యాంగ వ్యతిరేక శక్తులైన అగ్రకుల బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించి రాజ్యాంగ రక్షణ పార్టీ అయిన ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి మేకల సుమన్‌ను గెలిపించాలని ధర్మ సమాజ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండే రవి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీల హక్కులను పరిరక్షించే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేసేందుకు బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్రలు చేస్తోన్నాయని అన్నారు. రామరాజ్యం పేరుతో బీజేపీ 10 సంవత్సరాల కాలంలో అణగారిన వర్గాల ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. అదే బాటలో బీఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ పేరుతో ఇక్కడ సబ్బండ వర్గాల ప్రజల బతుకులను ఆగం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కుర్రీ స్వామినాథన్, జిల్లా ఉపాధ్యక్షులు కొగిల జితేందర్, జిల్లా కార్యదర్శి పొనగంటి సతీష్, మండల ప్రచార కమిటీ సభ్యులు ఇంజపెల్లి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి : ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-భూపాలపల్లి



కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలు అభివద్ధి జరుగుతుందని, అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు అందించేందుకు కృషి చేస్తానని గొప్పలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు భరోసా ఇచ్చారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుందరయ్య నగర్‌లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి జిల్లా కార్యదర్శి బందు సాయిలు అధ్యక్షత వహించగా ఇండియా కూటమి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యతో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్ర బీజేపీ రైతుల ఎరువుల సబ్సిడీ లు ఎత్తివేసి ఆధాని, అంబానీలకే కొమ్మ కాస్తూ వాళ్ళు చెప్పిన ధరాలనే నిర్ణఇస్తున్నారన్నారు. మోదీ దేశంలో నల్ల చట్టాలను తెచ్చి 700మంది రైతులను పొట్టన పెట్టుకుందని 2 కోట్ల ఉద్యోగుల ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. దేవుడి పేరుతో, మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయం పబ్బం గడిపే బిజెపికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని,రాహుల్ గాంధీని గెలిపించుకుంటే ఈ ప్రాంత వాసులకు ఇళ్ల పట్టాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. కడియం కావ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. పదేళ్ల మోడీ రాక్షస పాలనలో అన్ని వర్గాలకు నష్టం జరిగిందన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని అవ్వాలని అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గుడిసెలు వేసుకున్న అర్హులైన పేదలకు పట్టాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి భారి మెజార్టీతో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, కె రాజయ్య, ఆకుదారి రమేష్,అత్కూరి శ్రీకాంత్, శ్రీధర్, రాజేందర్, స్వర్ణ, శారద, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అప్పం కిషన్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించి లౌకిక శక్తుల్ని గెలిపించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



మతోన్మాదా బీజేపీని ఓడించి లౌకిక శక్తులను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో శుక్రవారం పార్టీ ఎన్నికల ప్రణాళిక బుక్లెట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ పాలనలో పదేళ్లలో లౌకికత్వం, ఆర్థిక స్వాలంబన,ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, ఫెడరలిజం దెబ్బతిని దేశంలో ప్రజాస్వామ్య విలువలు మంటకల్పి నిరంకుషత్వం పెరిగిపోయిందన్నారు. ప్రశ్నించే గొంతులను దేశద్రోహుల పేరుతో అరెస్టు చేస్తుందని అన్నారు. ఇటీవల న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రభీరపూ ర్కా యస్థ నుఅరెస్టు చేసిందన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని మార్చివేసి మనువా ద సిద్ధాంతం అమలు చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలో మతసామ రస్యాన్ని దెబ్బతిస్తుందనీ పేర్కొన్నారు. పబ్లిక్ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముకుంటుందన్నారు. దేశంలో వామ పక్షాల బలం చేకూర్చాలని పార్లమెంటులో వామ పక్షాల బలం పెరిగితే మత సామరస్యం కాపాడొచ్చని అన్నారు. విద్యలో ఆరు శాతం కేటాయిస్తామని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతామన్నారు. దేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం చేసి 14 రకాల వస్తువులను ప్రజలకు అందిస్తామని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు.కనీస వేతనం రూ.26000 ఇస్తామని ,పబ్లిక్ రంగ సంస్థలు కాపాడుతామని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రెడ్డి సాంబశివ, జిల్లా కమిటీ సభ్యులు ఎండి దావూద్ ,దుగ్గి చిరంజీవి, తోలెం క్రిష్టయ్య ,చిటమట రమేష్ , బాలోజు రమేష్. బోట కష్ణ. నాయిని కిష్టయ్య. తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి : గఫూర్ పాషా



ములుగు : పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని బీజేపీని చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా ప్రజలకు పిలుపు నిచ్చారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ములుగు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం కొర్ర రాజు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గఫూర్ పాషా మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరించి ప్రజా సంపదను ప్రైవేటుపరం చేస్తోందన్నారు. ప్రజల కష్టాలన్నీ తీరాలంటే ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. మహబూబాద్ పార్లమెంటు అభ్యర్థి బలరాం నాయక్‌కు తమ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు, రూప్ సింగ్, గుంజా రమేష్, చంటి, రవి తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీ నిఘా కొనసాగించాలి : జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ముందు 48 గంటలు చాలా కీలకమని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ నిఘా కొనసాగించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ మిని సమావేశపు హాలులో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో పోలింగ్‌కు 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్‌లో చేపట్టాల్సిన చర్యల గురించి సమీక్ష నిర్వహించారు. 13న పోలింగ్ దృష్ట్యా 11న సాయంత్రం 4 గంటలకు అన్ని ప్రచార కార్యక్రమాలు ముగియనున్నట్లు తెలిపారు. 11న సాయంత్రం 4 గంటల నుండి 13న పోలింగ్ ముగిసే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. మైకులు, డీజేలు, సభలు, సమావేశాలు నిర్వహించుట నిషేధమని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని 11న సాయంత్రం 4 గంటలకు ముగించాలని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే, ఆకర్షించే కార్యక్రమాలు జరుగకుండా పటిష్ట నిఘా కొనసాగించాలని అన్నారు. జిల్లాలో మద్యం విక్రయాలు నిలిపివే యాలని, ఆబ్కారీ అధికారులు పటిష్ట నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో 13న పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని అన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. మొబైల్ ఫోన్స్ లో బల్క్ ఎస్ఎంఎస్‌లు, సామాజిక మాధ్యమాల్లో ప్రచార కార్యక్రమాల పోస్టులు సైతం నిషేదమని స్పష్టం చేశారు. సైలెన్స్ పీరియడ్‌లో అక్రమాలను అడ్డుకునేందుకు అన్ని టీమ్స్ అత్యంత యాక్టివ్‌గా పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో విజయలక్ష్మి, సిపిఓ శామ్యూల్, డిపిఆర్ఓ శ్రీనివాస్, మత్స్య శాఖ అధికారి అవినాష్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఉద్యాన శాఖ అధికారి సంజీవరావు, మహిళా సంక్షేమ అధికారి నాగేశ్వరరావు, బిసి, ఎస్సి సంక్షేమ శాఖల అధికారులు శైలజ, సునీత, ఆర్డిఓ మంగిలాల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలతోనే...

- తల్లీబిడ్డకు ఆరోగ్యం : డీఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలతోనే తల్లీబిడ్డకు ఆరోగ్యం అని, కుటుంబానికి ఆర్థిక భారం కూడా తగ్గుతుందని డీఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా ఇటీవల నిర్మించిన బర్త్ వెయిటింగ్ వార్డును పరిశీలిం చారు. చెరువు ముందు ఉన్న చెత్తను పిచ్చి మొక్కలను తొలగించాలని వైద్యాధి కారి చంద్రకాంతిని ఆదేశించారు. అనంతరం ఓపీ రిజిస్టర్, గర్భిణుల రిజిస్టర్, అసంక్రమిత వ్యాధుల రిజిస్టర్లను పరిశీలించారు. ఈరోజు డెలివరీ డేట్ ఉన్న మౌనిక అనే గర్భిణికి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె అక్క సమాధానమిస్తూ... మౌనిక ఈనెల 8న వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆపరేషన్ ద్వారా మగ బిడ్డకు జన్మనిచ్చిందని తెలిపారు. దీంతో డీఎహెచ్ఓ ఆరోగ్యశాఖ సిబ్బంది పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పు చేయించకుండా ఏం చేస్తున్నారని అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని సంప్రదించకుండా ప్రైవేటు ఆసుపత్రిని సంప్రదించి ఆపరేషన్ చేయించుకోవడం ద్వారా ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, భవిష్యత్‌లో అనర్థాలు ఏర్పడే అవ కాశం ఉందని సూపర్వైజర్ లక్ష్మిని మందలించారు. దీంతో ఆమెకు ఆశలు, ఏఎన్ ఎంలు చెప్పినప్పటికీ తల్లి ఊరైన వరంగల్‌కు వెళ్లారని వివరించారు. ఈ నెలలో 14 డెలివరీలు ఉండగా ఇప్పటివరకు మూడు డెలివరీలు అయినట్టు వైద్యాధికారి వివరించారు. డీఎంహెచ్ఓ కల్పించుకొని వారం రోజుల నుండే గర్భిణులకు ఫోన్లు చేసి ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు. పరిస్థితిని బట్టి ములుగు జనరల్ ఆస్పత్రికి రిఫర్ చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో జరు గుతున్న ఎన్ఆర్జిఎస్ పనుల స్థలాల్లో ఓఆర్ఎస్ పంపిణీ చేస్తున్నారని, అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ అనూష, సూపర్వైజర్ లక్ష్మి, స్టాఫ్ నర్స్, తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని ఐటిడిఎ పిఓ చిత్రా మిశ్రా

నవతెలంగాణ - ములుగు

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని ఐటిడిఎ పిఓ చిత్రా మిశ్రా సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నోడల్ ఆఫీసర్లు, ఈవీఎంలు డిస్ట్రిబ్యూషన్ చేసే బ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రా మిశ్రా సిబ్బందికి పలు సూచనలు చేశారు. సెక్టార్ అధికారులు పోలింగ్ రోజున అన్ని ఏర్పాట్లు ఉండేలా చూసుకోవాలన్నారు. మే 13న ఆరు గంటలకే సిబ్బంది మాక్ పోలింగ్ నిర్వహించాలని, ఏమైనా ఈవీఎంలు సక్రమంగా పనిచేయకపోతే వెంటనే మార్చాలని తెలిపారు. చెక్ లిస్ట్ ప్రకారం సిబ్బంది ఈవీఎంలు, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేయాలని సూచించారు. అన్ని సక్రమంగా అందించాలని, పోలింగ్ సజావుగా సాగేలా అందరూ సహకరించాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్స్, తగిన మెటీరియల్ అంతా సక్రమంగా అందజేయాలని చెప్పారు. ఎండల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ, ఆర్డిఓ కే సత్యాపాల్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ పోలిస్ ఇన్‌స్టిట్యూట్ ఐపీఐ సభ్యుడిగా నాగరాజు

నవతెలంగాణ-గణపురం



ఇండియన్ పోలిస్ ఇన్‌స్టిట్యూట్ సభ్యుడిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల వాసి యువ న్యాయవాది నాగరాజ్ శాశ్వత సభ్యుడిగా ఎంపికయ్యారు. ఇండియాలో క్రిమినల్ చట్టా లపై పరిశోధన కొనసాగించడంతో పాటు పోలిస్ సంస్కరణల కోసం ఉద్యమించడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం. దేశంలో పేరు ప్రఖ్యాతలు గాంచిన ఐపీఎస్ అధికారులు ప్రకాష్‌సింగ్, సీబీఐ మాజీ డైరెక్టర్లు ఆర్‌కే రాఘవన్, ఆర్‌కె శుక్లాతోపాటు పలువురు ప్రొఫెసర్‌లు, పలు రాష్ట్రాల ప్రస్తుత మాజీ గవర్నర్లు, పేరు ప్రఖ్యాతలు గాంచిన జాతీయస్థాయి జర్నలిస్టులు, ఆర్‌బీఐ మాజీ గవర్నర్లు ఈ సంస్థలో సభ్యులుగా ఉంటారు. మేఘాలయ రాష్ట్ర గవర్నర్‌గా పని చేసిన ఆర్ఎస్ ముషాహేరి ప్రస్తుతం ఈ సంస్థకు చైర్మన్‌గా నాయకత్వం వహిస్తున్నారు. అయితే నాగరాజు ఇప్పటికే ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిమినాలజీ ఐఎస్‌సి సభ్యుడిగా ఉన్నారు. దీంతోపాటు లిటిల్ డిస్కర్స్ ఆన్ ఇండియన్ ఫెడరలిజం పుస్తక రచయితగా నాగరాజ్ చిన్న వయసులోనే పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. తనను ఈ సంస్థకు పరిశోధన సభ్యుడిగా ప్రతిపాదన చేసిన మాజీ డీజీపీ ఎం నాయర్‌తో పాటు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ఎస్పీగా పనిచేస్తున్న సరితకు నాగరాజ్ కతజ్ఞతలు తెలిపారు. నాగరాజు ప్రస్తుతం హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్నారు.

'19 నుంచి మల్లూరు బ్రహ్మోత్సవాలు'

నవతెలంగాణ-మంగపేట



ఈ నెల 19వ తేది నుంచి మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్‌చార్జి కార్యనిర్వాహణాధికారి మహేష్ తెలిపారు. శుక్రవారం ఆలయ పూజారులు, సిబ్బందితో కలిసి బ్రహ్మోత్సవాల(జాతర) తేదీల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 19న జాతర ఉత్సవాలు ప్రారంభమై 28వ తేదిన జరిగే వసంతోత్సవం తో ముగియనున్నట్లు తెలిపారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, రాఘవాచారి, రాజశేఖరశర్మ, పవన్ కుమారాచర్యులు, ఈశ్వర్ చంద్, వెంకట నారాయణ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలు జరిపిస్తే కఠిన చర్యలు

- ఇన్‌చార్జి డీసీపీఓ వెంకటస్వామి

నవతెలంగాణ-గణపురం

బాల్య వివాహాలు జరిపిస్తే కఠిన చర్యలు తప్పవని ఇంచార్జి డీసీపీఓ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం అక్షయ తతీయ పర్వదినం పురస్కరించుకొని మండలంలోని వీరయ్యపల్లిలో ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహాలు చేయవద్దని, బాలికలు అనారోగ్యాల పాలయ్యే ప్రమాదం ఉందని అన్నారు. బాలలను పనిలో పెట్టకూడదని బడికి విధిగా పంపించాలని అన్నారు. బాలల ప్రవర్తనలో వచ్చే మార్పులను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలు జరిపిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి తెలపాలన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన బాలలు విద్య, వైద్యం, పౌష్టికాహారం కొరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం అందించే స్పాన్సర్షిప్ కొరకు దరఖాస్తు చేసుకుంటే అర్హులకు నెలకు రూ.4వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ తిరుపతి 1098 సేవలపై వివరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శనివారం | మే 11, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీ హోరాహోరీ ర్యాలీలు

నవతెలంగాణ-శాయంపేట



వరంగల్ పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కడియం కావ్య గెలుపు కోరుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కార్నర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు వారి అనుచరులతో బైక్ ర్యాలీలు హోరాహోరీగా నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం, సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, సిపిఎం నాయకులు దొగ్గల తిరుపతి, చిరుమల్ల రమాదేవి, గుడిసె వాసులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, మారపల్లి కట్టయ్య తో పాటు నాయకులు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. కొప్పుల మాజీ సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 50 ద్విచక్ర వాహనాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు.

బల్క్ ఎస్ఎంఎస్‌ల ప్రసారంపై నిషేధం

- జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ పి.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్



ఈనెల 13న జరగనున్న సాధారణ పార్లమెంట్ ఎన్నికల నేపద్యంలో పోలింగ్ కు ముందు 48గంటల నిశ్శబ్ద సమయం లో రాజకీయ పరమైన ఎస్ఎంఎస్, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపడం నిషేధమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. సాధారణ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు 48 గంటల ముందు అనగా మే 11 సాయంత్రం 5.00 గంట ల నుండి 13 సాయంత్రం 5 గంటల వరకు నిశ్శబ్ద సమయం లో రాజకీయపరమైన ఎస్ఎంఎస్, బల్క్ ఎస్ఎంఎస్ ప్రసారాలను ఎన్నికల కమి షన్ నిబంధనల మేరకు నిషేధించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా పార్లమెంట్ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు తమ ప్రచారంలోభాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు, సూచనలను ఉల్లంఘించేలా అభ్యంతరకరమైన ఎస్ఎంఎస్, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపరాదని తెలిపారు. అభ్యంతకరమైన ఎస్ఎంఎస్ లను పంపినట్లయితే వారిపై విచారణ జరిపి భారత శిక్ష స్మృతి (ఐపీసీ) ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తన నియమావళి 1961 ప్రకారం పంపిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు ఎస్ఎంఎస్ లు పంపడానికి అయ్యే ఖర్చులను కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 48 గంట ల నిశ్శబ్ద వ్యవధిలో రాజకీయ స్వభావం గల ఎస్ఎంఎస్ ప్రచారాలను నిషేధించిన ఆదేశాలపై అభ్యర్థులు, వారి ఏజెంట్లు అప్రమత్తంగా ఉంటూ నిశ్శబ్ద సమయంలో పోలింగ్ ముగిసేంతవరకు సంక్షిప్త సందేశాలను పంపరాదని కలెక్టర్ సూచిం చారు.

గ్రామైక్య సంఘాల నిర్వహణ బాధ్యత లీడర్లదే

- శాసనాత్మక ఆడిట్ తోనే లావాదేవీల్లో పారదర్శకత
- పుస్తక నిర్వహణలో దిద్దుబాట్లకు చర్యలు తప్పవు
- బ్యాంకు లింకేజీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అనిత

నవతెలంగాణ-వరంగల్



గ్రామైక్య సంఘాల నిర్వహణ బాధ్యత వివో ప్రతినిధులదేనని బ్యాంకు లింకేజీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అనిత సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో సెర్ప్ కార్యాల యంలో వివో ప్రతినిధులకు నెలసరి సమీక్షా సమావేశం, గ్రామైక్య సంఘాల శాసనాత్మక ఆడిట్ వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమైక్య అధ్యక్షురాలు అరుణతో కలిసి డిపిఎం మాట్లాడారు. ఆడిట్లో తప్పిదాలు వివోఆడిట్లో ఎలాంటి తప్పిదాలు జరిగినా, పుస్తక నిర్వహణలో దిద్దుబాటులు ఉన్న సంబంధిత వివో ఏలపై శాఖ పరమైన చర్యలు తీసుకో వడం జరుగుతుందన్నారు. సీసీల సమన్వయ సహకారంతో వివో ప్రతినిధులు వివోలు స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయుటకు కషి చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులు పూర్తిచేయాలని సూచించారు ఈ సమావేశంలో వంశీకష్ణ చార్టెడ్ అకౌంటెంట్ కో వరంగల్ వారిచే మండలంలోని అన్ని గ్రామాల వివో ల ఆడిట్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

అనంతరం బదిలీపై కేరళకు వెళుతున్న ఎస్వీఈపి మెంటర్ రవీంద్రాను ఎమ్మెస్ ప్రతినిధులు ఏపిఎంలు సీసీలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వేణు, అశోక్, మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు అరుణ, సునీత, సీసీలు కొమురయ్య, రమేష్ స్వామి అనిల్ ఆడిటర్ నవ కాంత్, ప్రసాద్, పెండ్లి సంపత్ గ్రామాల వివో ప్రతినిధులు దాడి భవాని కట్ట రజిత బొమ్మెర పుశమ్మ శ్రీలత వివోఏలు తక్కలపల్లి శోభ బిర్రు దయాకర్ రమ్య స్రవంతి అనిత తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారాల్లో నేతల తీరుతో ప్రజల్లో అసహనం

- నాడు పునీతులు... నేడు కళంకితులా ?
- ఆరోపణలు.. ప్రత్యారోపణలతో ప్రజల్లో అసంతృప్తి



నవతెలంగాణ-వేలేరు

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలకేంద్రం వేలేరులో జరిగిన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల ఎన్నికల ప్రచార కార్నర్ సమావేశాల్లో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ టి.రాజయ్య, ఆరూరి రమేష్‌లు ఒకరిపై మరొకరు చేసుకుంటున్న పరస్పర విమర్శలు, ప్రతి విమర్శలు, ఆరోపనలతో ఓటర్లు నవ్వుకుంటున్నారు. గత శాసనసభ ఎన్నికల ప్రచారంలో కడియం శ్రీహరి వేలేరు మండల ఏర్పాటులో మండల అభివృద్ధి ప్రధాత పల్లా రాజేశ్వర్ రెడ్డి అని ఓటర్లను ఓట్లు అడిగి గెలిచి, తన కూతురుకు రాజకీయ ఉద్యోగమివ్వడానికి కాంగ్రెస్ పార్టీలోచేరి తన కూతురును కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంటు ఎన్నికల బరిలో నిలిపి ప్రచారసభల్లో సీఎం కేసీఆర్‌ని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎత్తిపోతల పథక పనులలో రూ.6 కోట్ల కమీషన్ తీసుకున్నాడని అందువల్లే పనులు నత్తనడకన నడుస్తున్నాయని ఇలాఅధికారంలో ఉన్నపుడు అవినీతికి పాలపడ్డాడని విమర్శించడం శోచనీయం, దళితబంధు ఇప్పిస్తాననే పేరుతొ వేలేరు మండలంలో వందలమంది దళితులవద్ద రెండులక్షల రూపాయలు వసూలు చేసి మోసంచేసిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అని మండల అభివృద్ధిని పట్టించుకోకుండా మండలానికి వచ్చిన ప్రతీసారి విందుకే ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించడం చేశారు. ఇదిలాఉంటే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గత శాసనసభ ఎన్నికలలో వేలేరు మండలం షోడశపల్లిలోని తన ఇంటికేంద్రంగా బిఆర్ఎస్ కార్యకర్తల, ప్రజల సమావేశాలు ఏర్పరచి అనుభవజ్ఞుడైన కడియం శ్రీహరి సేవలు తెలంగాణాకు అవసరమని, గతంలో అభివృద్ధి పనులు చేసిన వ్యక్తని ముఖ్యంగా వేలేరు మండలం అభివృద్ధి సాదించాలంటే కడియం సేవలు మనకు అవసరమని తెలిపి అతనిని స్టేషన్ ఘనపూర్ఎమ్మెల్యేగా కారుగుర్తుకు ఓటువేసి గెలిపించుకో వాలని తెలిపి గెలిపించారు. ఇప్పుడు కడియం శ్రీహరి కాంగ్రెస్ లో చేరగానే కడియం శ్రీహరి వేలేరు మండలంలోగాని, నియాజకవర్గంలోగాని ఏమి అభివృద్ధి చేయలేదని తెలుపడం విచిత్రంగా ఉంది.

వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ గత శాసనసభ ఎన్నికల వరకు బిజెపిని, దేశప్రధాని నరేంద్రమోడీని విమర్శిస్తూ బిజేపికి తెలంగాణాభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధిలేదని తెలంగాణాకు రావాల్సిన కేంద్ర నిధులు నరేంద్రమోడీ ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పుడేమీ అదే ఆరూరి బిజెపి పార్లమెంటు అభ్యర్తిగా పొటీ చేస్తూ వేలేరు మండలకేంద్రంలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో మాట్లాడుతూ నరేంద్రమోడి ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వ నిదులు సహకారంవల్లనే తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలలో రైతువేదికలు, శ్మశాన వాటికలు , డంపింగ్ యార్డుల ఏర్పాటుతోపాటు రోడ్లనిర్మాణం, స్ట్రీట్లైట్లు ఏర్పాటుచేసుకున్నామని తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర అభివద్ధి బిజెపివళ్లనే సాధ్యమవుతుందని తెలుపడం బలేవిచిత్రం గా ఉంది. వీటన్నింటిని గమనిస్తున్న ఓటర్లు, ప్రజలు, రంగులుమారుస్తున్న రాజకీయ నాయకుల స్వార్ధచింతన అధికారంకోసం వారి ఆరాటం ప్రజాసమస్యల పరిష్కారం, ప్రజల కనీస అవసరాలు విద్య ,వైద్య సేవలాభివద్ధిపై ఉంటె బాగుండేదని అనుకుంటున్నారు. వెరసి రంగులుమారుస్తున్న రాజకీయ నాయకుల తీరు పై వేలేరు మండలప్రజలు రాజకీయ చిత్రం -భళారే విచిత్రంగా ఉందనుకుంటున్నారు.

విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

- సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు బిక్షపతి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విశ్వబ్రాహ్మణ బ్రతుకులు మారుతాయి అని ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసినారు ఎన్నో పోరాటాలతో ముందున్నా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమాత్రం ఆదరించలేదని తెలంగాణ విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి అన్నారు. శుక్రవారం వడ్డేపల్లి శ్యామల గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం బిక్షపతి మాట్లాడుతూ గత ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ ల సమస్యలపైన స్పందించలేదని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంకు మద్దతు ఇస్తున్నామన్నారు. విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెండు వేల కోట్ల నిధులు మంజూరు చేయాలి. ప్రత్యేక కార్పోరేషన్ కు పాలక మండలి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ద్వారా గెలిచి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రంలో అన్ని కేంద్రాల్లో ఇండస్ట్రియల్ కార్యాలయం ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలన్నారు.రాజకీయంగా ఎదగడానికి నామినేట్ పోస్టులు తో పాటు స్థానిక సంస్థల ఎన్నికలలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కనీసం పదవులు కేటాయించాలని కోరారు. అలాగే ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని 50 ఏళ్లు పైబడిన వారికి 5000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతోజు బ్రహ్మచారి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు శంగారపు వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా అధ్యక్షులు కురిమిల రమేష్, పట్టణ అధ్యక్షులు కర్ణ కంటి శ్రీనివాస్,కార్పెంటర్ అధ్యక్షులు బాలోజు భద్రయ్య, ముఖ్య అతిథులు శంగార భాస్కర చారి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పాలకోజు నరసింహ చారి రాష్ట్ర వర్కింగ్, పాలకోట శ్రీధర్ ఆర్గనైజేషన్ సెక్రటరీ, దేవరకొండ నరసయ్య చారి యాదాద్రి జిల్లా అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన కళ్యాణ బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ శివ మార్కండేయ స్వామి ఆలయాలలో శుక్రవారం శ్రీ ఏకాదశ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. భద్రకాళి దేవస్థానం అర్చకులు గణేష్ ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో అంకురార్పణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, బాసాని లక్ష్మీనారాయణ, సదాశివుడు, చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం మే 11, 2024 www.navatelangana.com

'కాంగ్రెస్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు '

నవతెలంగాణ-మహాదేవపూర్

'కాంగ్రెస్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు 'అని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం కాళేశ్వరం కార్నర్ మీటింగ్ లో పుట్ట మధు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుపై ,కాంగ్రె స్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపట్ల శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడరాఉ. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలి పించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఆరింట్లో ఐదు నెరవేర్చిందన్నారు. మిగిలినవి ఎన్నికల అనంతరం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు లేతకారి రాజబాబు జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడీ లక్ష్మి- శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ బందేల సత్తమ్మ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిట్టూరి నగేష్ ,యూత్ నాయకులు కోంద్ర శేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ సీనియర్ నాయకులు సత్య నారాయణ, సారయ్య , షేకిల్,హైదర్ వెంకట స్వామి, కొంద్రా రాజబాబు,అమతం సారయ్య మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఎస్ఎఫ్ఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్‌కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మారి రాజు మాట్లాడుతూ కాటారం, మహాదేవపూర్ మండల కేంద్రాల్లో ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఎస్ఎంఎస్ హాస్టల్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వచ్చే విద్యా సంవత్సరంలో హాస్టల్ సొంత భవనాలు నిర్మించాలని కోరారు.

నేటి సాయంత్రంతో ముగియనున్న ప్రచారం

సామాజిక మాధ్యమాల్లో ప్రచార పోస్టులు సైతం నిషేధం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమాలు నేటి సాయంత్రం 4గంటల వరకు ముగియనున్నాయి. సైలెన్స్ పీరియడ్‌లో 24గంటలు పకడ్బందీ నిఘా కొనసాగించాలని, బల్క్ ఎస్ఎంఎస్ లు, సామాజిక మాధ్యమాల్లో ప్రచార పోస్టులు సైతం నిషేధం విధించినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ముందు 48గంటలు చాలా కీలకమని, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఎంపీడీవో, తహసీల్దార్‌ను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పర్యవేక్షణ టీమ్స్ 24 గంటలు పాటు నిరంతరాయంగా పటిష్ట నిఘాలో ఉండాలని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చ. తప్పక పాటించాలని, ఉల్లంఘన జరిగితేతగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఆరోగ్యశ్రీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఆరోగ్య శ్రీ సేవలను తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ విక్రమ్ తెలిపారు. శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యశ్రీ సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ రికార్డులను పరిశీలించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో కొనసాగుతున్న డయాలసిస్ వార్డును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయాలసిస్ సేవలు పొందుతున్న రోగుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సూపరిండెంట్ డా చంద్రశేఖర్, టీఎల్ అనీల్, ఆరోగ్య మిత్రాలు, డయాలసిస్ సెంటర్ నిర్వాహకులు ఉన్నారు.

మొక్కలను నీరందించాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మొక్కలకు ఉదయం, సాయంత్రం నీళ్లు పట్టి మొక్కలన్నీ బతికేలా చూడాలని ఎంపీఓ ప్రసాద్ సూచించారు. శుక్రవారం చంద్రుపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలోని నర్సరీని సందర్శించారు. గ్రామంలోని అంతర్గతరోడ్లు, డ్రైనేజీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామస్తులకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ఉపాధి కూలీలు ప్రభుత ఆదేశాల మేరకు కొలతలతో పని చేసి సరైన కూలి రూ.300 పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మయ్య, సెక్రటరీ సురేష్ పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి

నవతెలంగాణ -తాడ్వాయి



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించి, సీపీఐ(ఎం) బలపరిచిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి కోరారు. శుక్రవారం మండలంలోని ఊరట్టం కాలనీలో కాంగ్రెస్ నాయకులతో కలిసి సీపీఐ(ఎం) నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ దేశంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కూడా ప్రైవేట్ పరం చేసిందని ధ్వజమెత్తారు. రాజ్యాంగ హక్కులను పూర్తిగా కాలరాసిందని, దళితుల మీద దాడులు, మైనార్టీల మీద దాడులు, మహిళలపై దాడులు, అనేక రకాలుగా మనువాద సిద్ధాంతంతో పరిపాలన కొనసాగించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చిరంజీవి, అశోక్, చర్ప నర్సింగరావు, చాప సమ్మక్క, సౌజన్య, పోలెబోయిన మల్లక్క, దాసరి కష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి కరస్పాండెంట్ సత్కారం

నవతెలంగాణ చిట్యాల



ఇటీవల విడుదలైన సివిల్స్ లో జాతీయ స్థాయిలో 44వ ర్యాంక్ ఐఎఫ్ఎస్ లో సాధించిన అజయ్‌కుమార్‌ను కాకతీయ హై స్కూల్ కరస్పాండెంట్ ఎండీ రాజమహమ్మద్ సత్కరించారు. మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన మన్నెం అజయ్‌కుమార్ యుపిపిఎస్సి ఫలితాల్లో జాతీయస్థాయిలో 44ర్యాంకు సాధించి ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ ఐఎఫ్ఎస్‌కు ఎంపికైన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం వారి స్వగృహంలో ఘనంగా సత్కరించి అభినందించారు. అజయ్ కుమార్ ప్రాథమిక విద్యను మండల కేంద్రంలోని కాకతీయ హై స్కూల్‌లో అభ్యసించినట్లు తెలిపారు.కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ ప్రాథమిక విద్యను తమ పాఠశాలలో అభ్యసించి దేశంలో అత్యున్నత స్థానమైన ఉద్యోగాన్ని సంపాదించడం పట్ల తల్లిదండ్రులు మన్నెం వాసు భూలక్ష్మి అభినందించారు. సమావేశంలో డైరెక్టర్ మొహమ్మద్ హఫీజ్ పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌ను తరిమికొట్టాలి

తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల రవీందర్

నవతెలంగాణ-మల్హర్‌రావు



పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌ను తరిమికొట్టాలని, లేదంటే ఆదివాసీలకు తీరని అన్యాయం జరుగుతుందని తుడుండెబ్బ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గుర్రాల రవిందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత ప్రభుత్వం అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేసిందని, కనీసం బతకడానికి పోడు వ్యవసాయం చేసుకుంటే జైళ్ళ పాలు చేసిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని ఆరోపించారు. విద్యా, వైద్యం రంగాల్లోను బీఆర్ఎస్ మోసం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మత ద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతోందని అన్నారు. విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రవేటు పరం చేసి ఎస్సి, ఎస్టీ,బిసి, మైనార్టీలకు విద్యను దూరం చేస్తుందన్నారు. ఆదివాసీలకు జిఒ-3, 1/70, ఏజెన్సీ చట్టాలను దూరం చేస్తుందన్నారు. ఇలాంటి ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

లయన్స్ విజన్ సెంటర్ ఆధ్వర్యంలో కంటి శిబిరం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని సీతారాంపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం లయన్స్ విజన్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాన్ని నిర్వాహకులు డాక్టర్ వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట్ నారాయణ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేదలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు అందిస్తున్నామన్నారు. అంతేకాక ఉచితంగా ఆపరేషన్లు కూడా చేస్తున్నామన్నారు. వారానికి ఒకసారి తమ వాహనంలో తీసుకువెళ్లి ఉచిత ఆపరేషన్ చేయించి మళ్లి ఇంటికి తీసుకు వస్తున్నామన్నారు. ఆర్ఎంపీ పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ వైద్యులు యాకూబ్ రాజన్న పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జి లను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం రేగులగూడెం, కాటారం మండలంలోని గారేపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని జాప్యం లేకుండా ఓపిఎంఎస్‌లో కేటాయించిన రైస్ మిల్లులకు పంపాలన్నారు. ధాన్యం మగుమతిలో జాప్యం జరుగకుండా యజమానులు హామీలను సిద్దంగా ఉంచాలని తెలిపారు. అకాల వర్షాలు పడుతున్నాయని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటి కపుడు మిల్లులకు రవాణా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ శైలజ, తదితరులు పాల్గొన్నారు.



అన్నారం బ్యారేజీ వద్ద వాహనాలతనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని అన్నారం బ్యారేజీ వద్ద కాళేశ్వరం పోలీసులు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ భవానీసేన్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం అక్రమంగా తరలిపోతున్నాయనే సమాచారం మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.